DATE: 10-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 252

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 10 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



సిద్దిపేట జిల్లాలో మరోమారు కాల్పుల కలకలం భూతగాదాల నేపథ్యంలో కాల్పులు 5లో



దేశ చరిత్రలో భారీ ఉద్యోగాల ప్రకటన ఇదే.. : వినోద్‌కుమార్ 2లో

## తెలంగాణలో ఇక..
# ఉద్యోగాల జాతర

### నిరుద్యోగ చకోర పక్షులకు వర్షపుజల్లు

భారీగా ఉద్యోగ ఖాళీల భర్తీకి ప్రకటన

80,039 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు

11,103 కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ

ఇక ఏటా ఉద్యోగ క్యాలెండర్

నీళ్లు, నియామకాలు, తదితర అంశాలపై వివరణ

అసెంబ్లీ వేదికగా శుభవార్త తెలిపిన సీఎం కేసీఆర్

హైదరాబాద్,మార్చి9: నిరుద్యోగులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీపి కబురు అందించారు. ఎంతోకాలంగా ఆశపెడుతూ వచ్చి ఉద్యోగాలకు సంబంధించి ఎట్టకేలకు ప్రకటన చేశారు. అసెంబ్లీ వేదికగా భారీ ఉద్యోగ ప్రకటన చేశారు. ఉద్యోగార్థులకు ఆనందం నింపారు. ఉద్యోగ వయోపరి మితిని సడలించడంతో పాటు,కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తూ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న మొత్తం 80,039 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగగా ప్రకటించారు. ఇకముందు తెలంగాణలో కాంట్రాక్ట్ ఉద్యోగగాలు ఉండవని ప్రకటించారు. అలాగే ఏటా ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని అన్నారు. వనపర్తి పర్యటనలో చెప్పినట్లుగా అంతా టివిల ముందు కూర్చుని చూసేలా ఉద్యోగాలపై సుదీర్ఘ ప్రకటన చేశారు. అలాగే తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, ఉమ్మడి ఎపిలో ఎదుర్కొన్న అనుభవాలు, 9,10 షెడ్యూల్,ముల్కీ రూల్స్, రాష్ట్రపతి ఉత్తర్వులు తదితర అంశాలపై

- మిగతా 2లో



## ఇకనుంచి పక్కాగా లోకల్ రిజర్వేషన్లు

- ఎక్కడి వారికి అక్కడే ఉద్యోగాల కల్పన
- రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు స్థానిక రిజర్వేషన్లు
- గ్రూప్ పోస్టులకు నోటిఫికేషన్లు
- జోనల్, మల్టీ జోనల్ పోస్టులకూ నోటిఫికేషన్
- జిల్లాలు, జోన్ల వారీగా భర్తీల ప్రక్రియ
- అత్యధికంగా హైదరాబాద్‌లో పోస్టులు
- అతి తక్కువగా వనపర్తిలో ఖాళీలు
- 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ
- ఇకనుంచి కాంట్రాక్ పోస్టులకు చెల్లచీటీ
- యూనివర్సిటీల్లో భారీగా నియామకాలు
- 4794 టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ
- ఉద్యోగార్థుల వయోపరిమిత పదేళ్లు సడలింపు
- స్థానిక రిజర్వేషన్ల ఆధారంగా ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్,మార్చి9: రాష్ట్రంలో ఇక నుంచి భర్తీ చేసే ఆర్డీవో, డీఎస్పీ, సీటీవో, ఆర్టీవోతో పాటు గ్రూప్-1 ఉద్యోగాలన్నీ లోకల్ రిజర్వేషన్ల పరిధిలోకి వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభా వేదికగా ప్రకటించారు. ఉద్యోగ నియామకాల భర్తీపై శాసనసభ వేదికగా సీఎం సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఇందులో భాగంగా పలు విషయాలను వెల్లడించారు. కొత్తగా సాధించుకున్న రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు స్థానిక అభ్యర్థులకు రిజర్వేషన్ శాతం పెరగటమే కాకుండా స్థానిక రిజర్వేషన్ పరిధిలోకి వచ్చే పోస్టుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని కేసీఆర్ తెలిపారు. గత ఉత్తర్వుల ప్రకారం ఆర్డీవో, డీఎస్పీ,

- మిగతా 2లో



## తెలంగాణ ఎన్నో అన్యాయాలకు గురైంది

స్వరాష్ట్ర ఏర్పాటు చరిత్రలో ప్రత్యేక ఘట్టం

తెలంగాణ ఉద్యమాన్ని ప్రస్తావించిన కేసీఆర్

అందుకే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడామని వెల్లడి

**హైదరాబాద్,మార్చి9:** అనుకున్నట్లు గానే అసెంబ్లీలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు కీలక ప్రకటన చేశారు. వనపర్తిలో చేసిన ప్రకటన ఆధారంగా అసెంబ్లీలో భారీ ఉద్యోగ ప్రకటన చేశారు. తెలంగాణ ఉద్యమం, అనంతరం స్వరాష్ట్ర సాధన విషయాలను సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మరోమారు ప్రస్తావించారు. తెలంగాణ ఏర్పాటు చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టం అన్న కేసీఆర్.. తెలంగాణ తొలిదశలో ఉద్యమంలో నేనూ కూడా లాఠీదెబ్బలు తిన్నా.. వివక్ష, అన్యాయంతో తెలంగాణ నలిగిపోయిందన్నారు. తెలంగాణలో వేరే పార్టీలకు రాజకీయాలంటే ఓ గేమ్.. కానీ టీఆర్ఎస్ పార్టీకి రాజకీయాలంటే ఓ టాస్క్. ఈ రోజు తెలుగు సినిమాల్లో తెలంగాణ భాష పెడితేనే సినిమా హీరో క్లిక్ అవుతున్నాడు.. ఒకప్పుడు తెలంగాణ భాషను జోకర్‌లా పెట్టేవారని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ కోసం విద్యార్థులు ఉద్యమం

- మిగతా 5లో

## ఆలస్యంగా కళ్లు తెరిచిన
# జెలెన్స్కీ

నాటోలో చేరబోవడంలేదని ప్రకటన



5లో

## ప్రజానాడి




## యూపిలో తేలనున్న
# బలాబలాలు

### యోగి ఆదిత్యనాథ్ పాలనపై నేడు తీర్పు

- కమలానికీ ప్రతిష్టాత్మకం కానున్న ఫలితాలు
- మోడీ ప్రభావంపైనా సర్వత్రా ఆసక్తి
- ఎస్పీ, ప్రియాంకల సమ్మోహనానికీ పరీక్ష
- హెూరాహెూరి జరిగే అవకాశం
- ఐదు రాష్ట్రాల్లో నేడు కౌంటింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఉదయం నుంచే వెలువడనున్న ఫలితాలు
- ఆసక్తిగా ఎదురు చూస్తున్న రాజకీయపార్టీలు



**లక్నో,మార్చి9:** యూపి ఎన్నికల ఫలితాలు ఆసక్తిగా మారయి. గురువారం ఫలితాలు వెల్లడి కానుండడంతో మరోమారు ప్రస్తుత సిఎం యోగి మళ్లీ సిఎం అవుతారా అన్నది తేలనుంది. ఇకపోతే ప్రధానంగా మొన్నటి ఎన్నికలు బిజెపి, ఎస్పీల మధ్యనే నడిచాయని అంటున్నారు. అలాగే బిఎస్పీ పెద్దగా ప్రభావం చూపక పోవచ్చని అంటున్నారు. అంతేగగాకుండా మహిళలను, యువతను లక్ష్యంగా చేసుకుని ప్రియాంక గాంధీ రాజకీయప్రయోగం చేశారు. ఆమె ఛరిష్మా ఏ మేరకు పనిచేస్తుందన్నడానికి ఈ ఫలితాలు పరీక్ష కాబోతున్నాయి. ఇకపోతే అధికారం దక్కించుకునేంతగా ఎస్పీ కూడా

- మిగతా 5లో

## కేసీఆర్ ఉద్యోగం ఊడితేనే నిరుద్యోగులకు
# ఉద్యోగాలు

- కేసీఆర్ ఉద్యోగం పోయే సమయం వచ్చింది
- అందుకే ఉద్యోగాలపై ఆదరాబాదర ప్రకటన
- 2లక్షల ఖాళీలు ఉంటే ..మిగితావి కాకి ఎత్తుకు పోయిందా
- పీకే సలహాలతోనే ఉద్యోగాల లెక్కల ప్రకటన
- కేసీఆర్ తీరుపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ రేవంత్
- బిస్వాల్ కమిటీ నివేదిక బుట్టదాఖలు
- ఖాళీల విషయంలోనూ ఇంత మోసమా
- ఉద్యోగాల ప్రకటనపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- నిరుద్యోగ భృతి సంగతి మరిచారా
- నిరుద్యోగుల ఆగ్రహంతోనే ఉద్యోగాల ప్రకటన: విహెచ్



హైదరాబాద్,మార్చి9: కెసిఆర్ ఉద్యోగం పోయే సమయం వచ్చిందని, అందుకే నిరుద్యోగుల ఆగ్రహం నుంచి బయటపడేందుకు ఉద్యోగాల ప్రకటన డ్రామా మొదలు పెట్టారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ ఉద్యోగాన్ని ఊడబెరికితే మనమే 2 లక్షల ఉద్యోగాలు

- మిగతా 2లో

## ఉద్యోగాల ప్రకటనతో కేసీఆర్
# వాగ్దానం నిలిపారు

- మోడీ లా కేసీఆర్ ప్రజలను మోసం చేయలేదు
- గన్‌పార్క్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యేల పాలాభిషేకం
- గ్యాడ్యుయేషన్ రోజే ఉద్యోగాల ప్రకటన
- ఈ తరం విద్యార్థులు అదృష్టవంతులన్న కేటీఆర్
- నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నదే లక్ష్యం
- కేసీఆర్ ప్రకటనపై ఎమ్మెల్సీ కవిత హర్షం
- ఉద్యోగాల భర్తీ ప్రకటన హర్షణీయం
- కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అభినందనలు

హైదరాబాద్,మార్చి9: ఉద్యోగాల ప్రకటనతో బిజెపి,కాంగ్రెస్ నేతలు తలలు ఎక్కడ పెట్టుకుంటారో చెప్పాలని ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. కెసిఆర్ తెలంగాణ దేవుడని, తెలంగాణ తెచ్చిన నేత అధికారంలో ఉండి ఆకాంక్షలను నెరవేరుస్తున్నాడని అన్నారు. కేంద్రంలో మోడీ లాగా కాకుండా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేశారని అన్నారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గన్ పార్క్ దగ్గర సంబరాలు జరిగాయి. కేసీఆర్ అసెంబ్లీలో ఉద్యోగ ప్రకటనతో పలువురు నేతలు గన్‌పార్క్ వద్ద పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగ నోటిఫికేషన్ పై హర్షం వ్యక్తం చేశారు ఎమ్మెల్యేలు. అమరవీరుల స్థూపం వద్ద కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఎమ్మెల్యేలు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకం కూడా బీజేపీ తీసుకురాలేదన్నారు. మత కలహాలు సృష్టించి

- మిగతా 5లో

## తెలంగాణలో ఇక..
# ఉద్యోగాల జాతర

మొదటిపేజీ తరువాయి..

సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఇప్పటికే వివిధ శాఖల్లో లక్షకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ప్రకటించిన సిఎం కెసిఆర్ భారీ సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేసారు. 80,039 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ రోజు నుంచే నోటిఫికేషన్లు వెలువడుతాయని సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా తెలంగాణ పరిధిలోని అన్ని యూనివర్సిటీల్లో 2,020 బోధన పోస్టులను, 2,774 బోధనేతర పోస్టుల ను భర్తీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో మొత్తం ప్రత్యక్ష నియామక ఖాళీలు 91,142 ఉన్నాయని తేలింది. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ పోగా రాష్ట్రంలోని నేరుగా నియామకం చేయా ల్సిన ఖాళీల సంఖ్య 80,039 ఉన్నట్లు తేలిందని సీఎం తెలిపారు. ఈ పోస్టుల భర్తీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందనే శుభవార్తను రాష్ట్ర యువతకు తెలియజేయడానికి సంతోషిస్తున్నానని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ భర్తీ ప్రక్రియ వల్ల ఏటా సుమారు రూ. 7,000 కోట్ల అదనపు భారం రాష్ట్ర ఖజానాపై పడుతుందన్నారు. అయినా కూడా ప్రభుత్వం ఈ సాహసోపేత నిర్ణయాన్ని తీసుకుంది. ఇక నుంచి ఖాళీలను ముందే గుర్తించి, ప్రతీ సంవత్సరం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్‌ను ప్రకటించి, పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని విభాగాలు తమ వద్ద ప్రతీ సంవత్సరం ఏర్పడే ఖాళీల వివరాలు సిద్ధం చేస్తాయి. నోటిఫికేషన్ల జారీ కోసం ఆయా నియామక సంస్థలకు సమాచారం ఇస్తాయి. ఉద్యోగార్థులు అన్ని నియామక పరీక్షల్లో పోటీ పడేందుకు వీలుగా మధ్యలో తగిన వ్యవధి ఇస్తూ నోటిఫికేషన్లను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం కేసీఆర్ తెలిపారు.

మొత్తం తెలంగాణలో 91,142 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. నేటి నుంచే నోటిఫికేషన్లు వెలువడుతాయని కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణలో 11,103 కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ చేస్తున్నట్లు అసెంబ్లీలో వెల్లడించారు. విద్యాశాఖలో 25 నుంచి 30 వేల వరకు పోస్టులు, కొత్త జిల్లాలు, జోన్ల ప్రకారం ఉద్యోగాల భర్తీ చేస్తామని కేసీఆర్ తెలిపారు. క్షణమే 80,039 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు. అటెండర్ నుంచి ఆర్డీవో వరకు స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు కేసీఆర్ స్పష్టం చేశారు. అన్ని పోస్టుల్లో స్థానికులకు 95 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్లు ప్రకటించారు. 5 శాతం ఓపెన్ కోటాలో పోటీ పడొచ్చని కేసీఆర్ తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటనతో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సంబురాలు ఆకాశన్నాంటుతున్నాయి. కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం.. ఒక్కొక్కటిగా సాకారం చేసుకుంటూ వెళ్తోంది. భారీ ప్రాజెక్టులతో ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరందించి తెలంగాణను సస్యశ్యామలం చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం. కేసీఆర్ మానస పుత్రిక అయిన మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరును అందించారు. ప్రభుత్వానికి వివిధ మార్గాల్లో సమకూరుతున్న ఆదాయ వనరులను సబ్బండ వర్గాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. అంతే కాకుండా ఏడేండ్లలోనే అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచి, తలసరి ఆదాయంలో నంబర్‌వన్‌గా నిలిచింది.

మొత్తానికి నిరుద్యోగులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న ఉద్యోగ ప్రకటనను సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా చేశారు. మొత్తం 91,142 పోస్టులను భర్తీ చేయనున్నట్టు వెల్లడించారు. తక్షణమే 80,039 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు తెలిపారు. కాగా.. రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 11,103 కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించనున్నట్టు వెల్లడించారు. ఇకపై కాంట్రాక్ట్ పద్ధతితో నియామకాలు ఉండవన్నారు. కేసీఆర్ ఉద్యోగ నియామకాల్లో గరిష్ఠ పరిమితి పదేళ్లు పెంచాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా.. ఉద్యోగాల భర్తీకి వయోపరిమితి ఓసీ అభ్యర్థులకు 44, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 49, దివ్యాంగులు 54 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఇక తెలంగాణలో ఏయే శాఖలో ఎన్ని పోస్టులను భర్తీ చేయనున్నారో వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్ -1 - 503, గ్రూప్ -2 582గ్రూప్-3 - 1,373, గ్రూప్-4ల - 9,168 పోస్టుల భర్తీజిల్లా స్థాయిలో 18,866మల్టీజోన్‌లో 13,170




పోస్టులుఅదర్ కేటగిరి వర్సిటీలు 8,174పోలీస్ శాఖ 18,334సెకండరీ ఎడ్యుకేషన్ 13,086 పోస్టులువైద్యశాఖ 12,755ఉన్నత విద్యాశాఖలో 7778 పోస్టులుబీసీ వెల్ఫేర్ 4311 పోస్టులురెవెన్యూలో 3560 పోస్టులుఎస్సీ వెల్ఫేర్ 2879 పోస్టులుఇరిగేషన్‌లో 2692 పోస్టులుట్రైబర్ వెల్ఫేర్ 1825పర్యావరణ, ఫారెస్ట్ సైన్స్ 1598 పోస్టులుపంచాయతీరాజ్ 1455ఉపాధి 1221 పోస్టులుఆర్థిక శాఖ 1146స్త్రీశిశు సంక్షేమ శాఖ 895 పోస్టులుమున్సిపల్ 859వ్యవసాయం 801 పోస్టులురవాణా 563పశుసంవర్ధక శాఖలో 353 పోస్టులుపరిపాలన శాఖ 343యువజన, టూరిజం 184 పోస్టులుఎ÷-లానింగ్ 136సివిల్‌సప్లై 106అసెంబ్లీ 25ఎనర్జీ 16 పోస్టులు ఉన్నాయి. ఈ ప్రకటన మొదలు పెట్టగానే అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. కెసిఆర్‌కు అబినందనలు తెలుపుతూ నినదించారు.

# ఇకనుంచి పక్కాగా లోకల్ రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

సిటివో, ఆర్‌టీవో, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తదితర గ్రూప్ 1 ఉద్యోగాలకు లోకల్ రిజర్వేషన్ వర్తించేది కాదు. ఇప్పుడు ఇవన్నీ కూడా లోకల్ రిజర్వేషన్ల పరిధిలోకి తీసుకొచ్చామని కేసీఆర్ ప్రకటించారు. గతంలో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 60 నుంచి 80 శాతం వరకు మాత్రమే లోకల్ రిజర్వేషన్ పరిధి ఉండేది. ఇప్పుడు అన్ని పోస్టులకు 95 శాతం లోకల్ రిజర్వేషన్ వర్తిస్తుంది అని స్పష్టం చేశారు. స్థానిక అభ్యర్థులు తమ స్వంత జిల్లా, జోన్, మల్టీ జోన్‌లలో 95 శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కలిగి ఉండడమే కాక ఇతర జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్‌లలో 5 శాతం ఓపెన్ కోటా ఉద్యోగాలకు కూడా పోటీ పడవచ్చు అని సీఎం పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థులు తమ జిల్లాలో జిల్లా కేడర్ పోస్టులకు తమ జోన్ లోని జోనల్ క్యాడర్ పోస్టులకు అర్హత కలిగి ఉంటారని కేసీఆర్ స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత ఆయా ఉద్యోగాలకు పోటీ పడటానికి గతం కన్నా ఎక్కువ అవకాశాలు లభిస్తాయని తెలియజేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. 7 జోన్లు, 33 జిల్లాల వారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగ ఖాళీలు, సిబ్బంది కొరత వంటి సమస్యలు తీరుతాయని కేసీఆర్ స్పష్టం చేశారు.

నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ శుభవార్త అందించారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 80,039 పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ చేపడుతున్నామని శాసనసభలో ప్రకటించారు. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పోస్టులతోపాటు జిల్లాలు, జోనల్, మల్టీజోనల్, సెక్రటేరియట్, హెచ్‌ఓడీలు, వర్సిటీల్లోని పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ చెప్పారు. వీటిలో జిల్లాల్లో మొత్తం 39,829 పోస్టులు ఉన్నాయి. ఇక పై రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తేల్చిచెప్పారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్ల ప్రకటన సందర్భంగా ఈ విషయాన్ని కేసీఆర్ వెల్లడించారు. రాష్ట్రంలోని 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణకు కాంట్రాక్టు ఉద్యోగులు వారసత్వంగా లభించారు. ప్రభుత్వరంగంలో ఇంత పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండటం సబబు కాదని తెలంగాణ ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం ఏర్పాటైన కొత్తలోనే 2014 జూన్ 2 నాటికి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న వారిని మానవీయ దృక్పథంతో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయించింది. అయితే కొన్నిరాజకీయ పార్టీలు సంకుచిత మనస్తత్వంతో కోర్టులో కేసులు వేసిన నేపథ్యంలో హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వుల కారణంగా ఈ ప్రక్రియ మధ్యలో నిలిచిపోయింది.



ప్రభుత్వం పట్టు విడవకుండా న్యాయ పోరాటం చేసింది. ప్రభుత్వ పోరాటం ఫలితంగా గతేడాది డిసెంబరు 7న సంబంధిత రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలను వెలువరించింది. అవరోధాలన్నీ తొలగిపోయిన నేపథ్యంలో కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తున్నది. ఇక పై రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగ నియామకాలుండవు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 పోస్టులతోపాటు జిల్లాలు, జోనల్, మల్టీజోనల్, సెక్రటేరియట్, హెచ్‌ఓడీలు, వర్సిటీల్లోని పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సిఎం కెసిఆర్ చెప్పారు. వీటిలో జిల్లాల్లో మొత్తం 39,829 పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 పోస్టులను భర్తీ చేస్తున్నామని సిఎం కెసిఆర్ ప్రకటించారు. గ్రూప్‌ల వారీగా ఖాళీల వివరాలు పరిశీలిస్తే గ్రూప్ 1- 503 ఉద్యోగాలు,గ్రూప్ 2- 1,373 ఉద్యోగాలు గ్రూప్ 4- 9168 పోస్టులు ఉన్నాయి. ఇక క్యాడర్ వారీగా ఖాళీలు.. పరిశీలిస్తే జిల్లాల్లాలో- 39,829. జోన్లలో- 18,866, మల్టీజోనల్ పోస్టులు-13,170,సచివాలయం,హెచ్‌ఓడీలు, విశ్వవిద్యాయాల్లో- 8,147 పోస్టులు ఉన్నాయి. జిల్లాల వారీగా ఖాళీలు.. పరిశీలిస్తే హైదరాబాద్ - 5,268, నిజామాబాద్- 1,976, మేడ్చల్ మల్కాజ్‌గిరి- 1,769, రంగారెడ్డి- 1,561, కరీంనగర్- 1,465, నల్లగొండ- 1,398, కామారెడ్డి- 1,340, ఖమ్మం- 1,340, భద్రాద్రి కొత్తగూడెం- 1,316, నాగర్‌కర్నూల్- 1,257, సంగారెడ్డి- 1,243, మహబూబ్‌నగర్- 1,213, ఆదిలాబాద్- 1,193, సిద్దిపేట- 1,178, మహబూబాబాద్- 1,172, హనుమకొండ- 1,157, మెదక్- 1,149, జగిత్యాల- 1,063, మంచిర్యాల- 1,025, యాదాద్రి భువనగిరి- 1,010, జయశంకర్ భూపాలపల్లి- 918, నిర్మల్- 876, వరంగల్- 842, కుమ్రం భీం ఆసీఫాబాద్- 825, పెద్దపల్లి- 800, జనగాం- 760, నారాయణపేట్- 741, వికారాబాద్- 738, సూర్యాపేట- 719, ములుగు- 696, జోగులాంబ గద్వాల- 662, రాజన్న సిరిసిల్లా- 601, వనపర్తి- 556. ఉన్నాయి. జోన్లు, మల్టీ జోన్లవారీగా ఖాళీల వివరాలు.. పరిశీలిస్తే జోన్‌లలో18,866 ఖాళీలు, మల్టీ జోన్‌లలో 13,170 పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కేసీఆర్ చెప్పారు. ఇందులో జోన్లు, మల్టీ జోన్లవారీగా ఖాళీల వివరాలు..ఇలా వున్నాయి. కాళేశ్వరం జోన్‌లో- 1,630, బాసర జోన్- 2,328, రాజన్న జోన్- 2,403, భద్రాద్రి జోన్- 2,858, యాదాద్రి జోన్- 2,160, చార్మినార్ జోన్- 5,297, జోగులాంబ జోన్- 2,190. ఉన్నాయి. మల్టీజోన్ 1- 6,800, మల్టీజోన్ 2- 6,370. గుర్తించామన్నారు. ÷ూష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో 80,039 ఖాళీలు ఉన్నాయని, వాటిని నేరుగా భర్తీ చేస్తున్నామని సిఎం కెసిఆర్ ప్రకటించారు. నియామక ప్రక్రియ నేటినుంచే ప్రారంభమవుతుందని చెప్పారు. హోం శాఖ- 18,334, సెకండరీ ఎడ్యుకేషన్- 13,086, హెల్త్, మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్- 12,755, హయ్యర్ ఎడ్యుకేషన్- 7,878, బీసీల సంక్షేమం- 4,311, రెవెన్యూ శాఖ- 3,560, ఎస్సీ వెల్ఫేర్ శాఖ- 2,879, నీటిపారుదల శాఖ- 2,692, ఎస్టీ వెల్ఫేర్- 2,399, మైనారిటీస్ వెల్ఫేర్- 1,825, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ మరియు టెక్నాలజీ- 1,598, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ- 1,455, లేబర్, ఎంఎ÷-లాయిమెంట్- 1,221, ఆర్థిక శాఖ- 1,146, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్- 895, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్- 859, అగ్రికల్చర్, కో-ఆపరేషన్- 801, రవాణా, రోడ్లు, భవనాల శాఖ- 563, న్యాయశాఖ- 386, పశుపోషణ, మత్స్య విభాగం- 353, జనరల్ అడ్మినిస్ట్రేషన్- 343, ఇండస్ట్రీస్, కామర్స్- 233, యూత్ అడ్వాన్స్మెంట్, టూరిజం, కల్చర్- 184, ఎ÷-లానింగ్- 136, ఫుడ్, సివిల్ సప్లయిస్- 106, లెజిస్లేచర్- 25, ఎనర్జీ- 16 ఖాళీలు భర్తీ కానున్నాయి. ఇందులో 39,829 పోస్టులు జిల్లాల్లో ఖాళీగా ఉన్నాయని, వాటిని నేరుగా భర్తీ చేస్తామన్నారు. వాటికి సంబంధించిన నియామక ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అత్యధికంగా హైదరాబాద్‌లో 5,268 ఖాళీలు ఉండగా, 1,976 పోస్టులతో నిజామాబాద్, 1769 పోస్టులతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక అతి తక్కువగా వనపర్తి జిల్లాలో 556 పోస్టులు ఉండగా, రాజన్న సిరిసిల్లాలో 601 ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను త్వరలోనే చేపడుతామని సీఎం శాసనసభా వేదికగా ప్రకటించారు. తెలంగాణ పరిధిలోని అన్ని యూనివర్సిటీల్లో 2,020 బోధన పోస్టులను, 2,774 బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో మొత్తం ప్రత్యక్ష నియామక ఖాళీలు 91,142 ఉన్నాయని తేలింది. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ పోగా రాష్ట్రంలోని నేరుగా నియామకం చేయాల్సిన ఖాళీల సంఖ్య 80,039 ఉన్నట్లు తేలిందని సీఎం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక నోటిఫికేషన్లతో పాటు నిరుద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ మరో తీపి కబురు అందించారు. పోలీస్ శాఖ వంటి యూనిఫాం సర్వీసులు మినహా ఇతర ప్రత్యక్ష నియామకాల్లో గరిష్ఠ వయోపరిమితిని పదేండ్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీనివల్ల మరింతమంది ఉద్యోగార్థులకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదని సీఎం తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ఓసీలకు 44 ఏండ్లకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 49 ఏండ్లకు, దివ్యాంగులకు 54 ఏండ్లకు గరిష్ఠ వయోపరిమితి పెరుగు తుందన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భర్తీ చేసే ఆర్డీవో, డీఎస్పీ, సీటీవో, ఆర్టీవోతో పాటు గ్రూప్-1 ఉద్యోగాలన్నీ లోకల్ రిజర్వేషన్ల పరిధిలోకి వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఉద్యోగ నియామకాల భర్తీపై శాసనసభ వేదికగా సీఎం సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఇందులో భాగంగా పలు విషయాలను వెల్లడించారు. కొత్తగా సాధించుకున్న రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు స్థానిక అభ్యర్థులకు రిజర్వేషన్ శాతం పెరగటమే కాకుండా స్థానిక రిజర్వేషన్ పరిధిలోకి వచ్చే పోస్టుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని కేసీఆర్ తెలిపారు. గత ఉత్తర్వుల ప్రకారం ఆర్డీవో, డీఎస్పీ, సిటివో, ఆర్‌టీవో, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తదితర గ్రూప్ 1 ఉద్యోగాలకు లోకల్ రిజర్వేషన్ వర్తించేది కాదు. ఇప్పుడు ఇవన్నీ కూడా లోకల్ రిజర్వేషన్ల పరిధిలోకి తీసుకొచ్చామని కేసీఆర్ ప్రకటించారు.

గతంలో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 60 నుంచి 80 శాతం వరకు మాత్రమే లోకల్ రిజర్వేషన్ పరిధి ఉండేది. ఇప్పుడు అన్ని పోస్టులకు 95 శాతం లోకల్ రిజర్వేషన్ వర్తిస్తుంది అని స్పష్టం చేశారు. స్థానిక అభ్యర్థులు తమ స్వంత జిల్లా, జోన్, మల్టీ జోన్‌లలో 95 శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కలిగి ఉండడమే కాక ఇతర జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్‌లలో 5 శాతం ఓపెన్ కోటా ఉద్యోగాలకు కూడా పోటీ పడవచ్చు అని సీఎం పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థులు తమ జిల్లాలో జిల్లా కేడర్ పోస్టులకు తమ జోన్ లోని జోనల్ క్యాడర్ పోస్టులకు అర్హత కలిగి ఉంటారని కేసీఆర్ స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత ఆయా ఉద్యోగాలకు పోటీ పడటానికి గతం కన్నా ఎక్కువ అవకాశాలు లభిస్తాయని తెలియజేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. 7 జోన్లు, 33 జిల్లాల వారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగ ఖాళీలు, సిబ్బంది కొరత వంటి సమస్యలు తీరుతాయని కేసీఆర్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఉద్యోగం ఊడితేనే నిరుద్యోగులకు
# ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..

నియమించుకోవచ్చని అన్నారు. బిస్వాల్ కమిటీ పక్కకు పోయిందని, అలాగే గతంలో ఇచ్చిన ప్రకటనలు పక్కకు పోయి ఇప్పుడు 80వేల ఉద్యోగాలని అంటూ మోసానికి దిగారని అన్నారు. 2014లో లక్షన్నర ఉద్యోగాలు భర్తీ చేస్తామని కేసీఆర్ చేసిన ప్రకటనను రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఇవాళ 80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారని, మిగిలిన ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. టీ కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ మళ్లీ అబద్దాలు ఆడుతున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఉద్యోగాల ప్రకటన అంతా దగా అని దీనిని నిరుద్యోగులు నమ్మొద్దన్నారు. పికె రాసిచ్చిన మేరకు అసెంబ్లీలో ప్రకటన చేశారని సీఎం కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. ఇకపోతే ఖాళీలు ఎప్పటి లోపు భర్తీ చేస్తారో చెప్పలేదని సెటైర్ వేశారు. గతంలో లక్ష ఏడూ వేలు ఖాళీలు ఉన్నాయని, మరొక 50 వేలు ఖాళీ కాబోతున్నాయని 7 సెప్టెంబర్ 2014 చెప్పారన్నారు. లక్ష 50 వేలు ఉద్యోగాలు భర్తీ చేస్తానన్నారు.. బిస్వాల్ కమిటీ లక్ష 91 వేలు ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని చెప్పారు. 9 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిస్వాల్ కమిటీ నివేదిక ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇవాళ సభ లో కేసీఆర్ అబద్దాలు చెప్పాడని, లక్ష 50 వేలు ఖాళీలు ఉన్నాయని, 80 వేలు ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని ప్రకటించాడన్నారు. మిగిలిన ఉద్యోగాలు కాకి ఎత్తుకు పోయిందా అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ ని ఉద్యోగాలు అడుక్కోవాల్సిన అవసరం లేదని, 12 నెలలలో మన ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని, కేసీఆర్ ఉద్యోగం పోతే తప్ప నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులతో కాంగ్రెస్ ఆందోళనకు దిగడం,ప్రగతిభవన్ ముట్టించడంతో సీఎం కేసీఆర్‌కు వణుకు పుట్టిందని చెప్పారు. అందుకే అసెంబ్లీలో ఆదరాబాదరాగా ఉద్యోగాల ప్రకటన చేశారన్నారు. నిరుద్యోగులను మరోసారి నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిస్వాల్ కమిటీ లక్షా 91 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని నివేదిక ఇస్తే కేవలం 80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారని చెప్పారు. మిగతా లక్షకు పైగా ఉద్యోగాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ భృతిపై ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పెడుతున్న సెగతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిభవన్ వీడి జిల్లాలు తిరుగుతున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఆశపెట్టి నెరవేర్చకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పరీక్షలు నిర్వహించి, నియామక పత్రాలు ఇచ్చే వరకు పోరాడతామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ సభ్యత్వం తసీఉకున్న వారికి 2లక్షల ప్రమాద బీమా ఇస్తున్నామని అన్నారు. దీనిని సద్వినియోగం చేయాలన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. సీఎం కేసీఆర్ ఆర్భాటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ బిస్వాల్ కమిటీ లక్ష 91 వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నట్లు చెప్పిందన్నారు. కానీ కేవలం 80వేల ఉద్యోగాల ప్రకటనతో మరోమారు మోసం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి క్యాలండర్ ఏడాది వెనకబడిందన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూపులు చూపి ఇప్పుడు పూర్తిస్థాయిలో ఖాళీలను భర్తీ చేయడంలో వెనకంజ వేశారని అన్నారు. నిరుద్యోగులను ఆత్మహత్యలకు నెట్టి ఇవాళ ఆర్భాటం చేస్తున్నారని విమర్శించారు. అదనపు జిల్లాలతో అదనపు ఉద్యోగాలు ఎందుకు క్రియేట్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న ఖాళీలు, రిటైర్‌మెంట్‌తో ఏర్పడ్డ ఖాళీల భర్తీకి ఇంత హంగామా అవసరమా? అన్నారు. కేవలం 13 వేల ఉపాధ్యాయ ఖాళీలకు ఇంత ఆర్భాటమా?.. నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. స్థానికత పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్‌లో కూడా స్థానికులకే అవకాశం దక్కేలా చూడాలన్నారు. 80 వేల ఉద్యోగాల భర్తీకి నిర్ణీత కాల వ్యవధి ప్రకటించాలన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఉద్యోగాల నుంచి తొలగించిన దుర్మార్గుడు కేసీఆర్ అని, కనీసం టెట్ కూడా ప్రభుత్వం నిర్వహించలేదని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. నిరుద్యోగుల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కారణంగానే సీఎం కేసీఆర్ ఈరోజు ఈ ఉద్యోగ ప్రకటన చేశారని వీహెచ్ వ్యాఖ్యానించారు. ఉద్యోగాల ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని.. కానీ గతంలో హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతి కూడా ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణలో కొత్తగా 80వేల ఉద్యోగాల భర్తీ చేయాలని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఈ అంశంపై స్పందించారు.

తెలంగాణ రాష్ట్రం ఒక్క కేసీఆర్ వల్లే రాలేదని.. అందరి త్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం అని వీహెచ్ అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 3 వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు కాబట్టే ఈరోజు ఉద్యోగాల ప్రకటన చేశారని వీహెచ్ ఆరోపించారు. వయోపరిమితిపై గురించి కాంగ్రెస్ ఎన్నో ఏళ్ల నుండి పోరాడితేనే ఇప్పుడు ప్రభుత్వం 49 సంవత్సరాల వయోపరిమితిని పెంచిందన్నారు. తక్షణమే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని.. పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు ఇవ్వాలని కోరారు. ఉద్యోగాల కోసం చనిపోయిన కుటుంబాలను కూడా కేసీఆర్ ప్రభుత్వం ఆదుకోవాలని హితవు పలికారు.

## సిద్దిపేట జిల్లాలో మరోమారు కాల్పల కలకలం
### భూతగాదాల నేపథ్యంలో కాల్పులు

సిద్దిపేట,మార్చి9: సిద్దిపేట జిల్లాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. గత నెలలో రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఘటనను మరచిపోక ముందే తాజాగా తొగుట మండలం రాంపూర్‌లో మరోసారి కాల్పుల ఘటన చోటు చేసుకున్నది. ఆకుల వంశీ అనే వ్యక్తిపై ఒగ్గు తిరుపతి వర్గీయులు కాల్పులు జరిపారు. వీరిద్దరు దుబ్బాక మండలం చెల్లాపూర్‌కు చెందిన వారుగా కాగా.. భూ, కుటుంబ తగాదాల నేపథ్యంలోనే కాల్పులు చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నది. గతంలో తిరుపతిపై వంశీ హత్యాయత్నం చేశారని, ఈ క్రమంలో హత్య కేసు విచారణ కోసం కోర్టుకు హాజరై తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సమయంలో వంశీపై తిరుపతి వర్గీయులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు తిరుపతిని అదుపులోకి తీసుకొని, సంఘటనా స్థలానికి తీసుకొని వెళ్లి.. ఆ ప్రాంతంలో పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. అయితే, బాధితుడు వంశీకి గాయాలయ్యాయా? అతని ఆరోగ్య పరిస్థితి ఏంటన్న వివరాలు తెలియాల్సి ఉన్నది. తిరుపతి, వంశీ ఇద్దరు బంధువులేనని.. గత కొంతకాలంగా భూ వ్యవహారాలు, కుటుంబ తగాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే హత్యా యత్నం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది భూ వివాదంలో హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నంలో జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అది కూడా భూ వివాదానికి లింక్ అయ్యే ఉందని చెబుతున్నారు. తెలంగాణలో వరుస కాల్పుల ఘటనలు కలకలం రేపుతున్నాయి.



## దేశ చరిత్రలో భారీ ఉద్యోగాల ప్రకటన ఇదే.. : వినోద్‌కుమార్

హైదరాబాద్ : కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వం కొత్త ఉద్యోగాల భర్తీ ప్రకటన చేసిందని, దేశ చరిత్రలో ఇదే భారీ ఉద్యోగ భర్తీ నిర్ణయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 91,142 వేల పైచిలుకు కొత్త ఉద్యోగాల భర్తీ చేసే ప్రక్రియకు సీఎం కేసీఆర్ ఇవాళ శ్రీకారం చుట్టారన్నారు.దేశ చరిత్రలోనే ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించబడే రోజు అని, ఇంత భారీ స్థాయిలో కొత్త ఉద్యోగాల భర్తీ చేసే నిర్ణయం గతంలో దేశ వ్యాప్తంగా ఎక్కడా జరగలేదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిరుద్యోగుల ఆషాకిరణం అని ఆయన అన్నారు. కొత్త ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే అభ్యర్థులు బాగా చదువుకోవాలని సూచించడంతో పాటు యువతీ, యువకులకు శుభాకాంక్షలు తెలిపారు.





సీఎం సహాయ నిది ద్వారా మంజూరైన రూ. 37,800/- విలువగల చెక్కును లక్ష్మణాచారికి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. పాల్గొన్న పట్టణ పార్టీ కార్యదర్శి బోయిన్‌పల్లి ప్రశాంత్ రావు, తదితరులు



బిజెపి ఎమ్మెల్యేలను అసెంబ్లీ సమావేశాల నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కోరుట్ల పట్టణ బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల నల్లబ్యాడ్జీలతో నిరసన.

## టీజెఎ దేవరుప్పుల మండల అధ్యక్షులుగా భాషిపాక ఎల్లేష్

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యూ జె (ఐ)) అనుబంధ సంస్థ అయిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్



దేవరుప్పుల మండల అధ్యక్షులుగా భాషిపాక ఎల్లేష్ (సూర్య దినపత్రిక) ను బుధవారంనాడు నియమించినట్లు జనగామ జిల్లా టీ జె ఏ అధ్యక్షులు నీల నరేశ్ బాబు, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దూరి సోమశేఖర్ తెలిపారు. అనంతరం నీల నరేశ్ బాబు మాట్లాడుతూ.... జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ పోరాడుతుందని అన్నారు.

**దేవరుప్పుల మండల నూతన కమిటీ:**
దేవరుప్పుల మండల నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులు గా గుండు సుధాకర్ (జై తెలంగాణ టీవీ), ఉపాధ్యక్షులుగా బడుగు శ్రీకాంత్ (అక్షర విజేత పత్రిక), ప్రధాన కార్యదర్శి గా పేరపు నరేష్ (ప్రభంజనపథం న్యూస్), కోశాధికారి నాయకపు శేఖర్ (దిశ దినపత్రిక), కార్యవర్గ సభ్యులుగా దూదిమెట్ల సోమలింగం (వి3 న్యూస్), పత్తేపురపు శేఖర్ (ప్రజానేత్ర), దీకొండ విష్ణు (నిఘా న్యూస్), గురిజాల మధు (జనం గొంతుక ), నల్లా విక్రమ్ కుమార్ (వి 5 న్యూస్), తాడూరు రమేష్ (నేటి ధాత్రి) గా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన వారు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల రెవెన్యూ కార్యాలయము ముందు ధర్నా


**చిల్పూర్ మార్చి 09 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే లను సస్పెండ్ చేయడం గురించి జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు గుగులోతు మధు



నాయక్, జిల్లా అధికార ప్రతినిధి సంపత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాలి రాజు, సదం భీమన్న, మరబాయిన రమేష్, వలబోజు బ్రహ్మాచారీ, జక్కుల లింగయ్య, ఉరది రాజు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను, ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్

**కరీంనగర్ రూరల్ మార్చి 09 (ప్రజామంటలు):** అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ 91,142 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ నుమర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....



తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను, ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ముఖ్యమంత్రి గా తెలంగాణ రాష్ట్రాన్ని సమూలంగా అభివృద్ధి చేస్తున్నారు. బీడు భూముల్లో కాళేశ్వరం నీళ్ళు పారుతున్నాయి. స్వరాష్ట్రంలో నిధుల వరదపారుతుంది. ఈరోజు నియామకాల జాతర జరుగుతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. అసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, సాగునీరు, తాగు నీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.



అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలను సస్పెండ్‌కు నిరసన, ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో మహేశ్వర్ కు వినతి పత్రం ఇచ్చిన ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు బట్టు జకరయ్య, జిల్లా దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రణధీర్ ఉపాధ్యక్షులు వై బాలు, రాజేందర్, మారుతి, సతీష్, సురేష్ తదితరులు

# ఉద్యోగాల ప్రకటనతో తెరాస యువత సంబరాలు

### కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకాలు

**జగిత్యాల మార్చి 09 (ప్రజామంటలు):** తెరాస పార్టీ యువ జన మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల పట్టణ తహసిల్ చౌరస్తాలో అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ గారు ఉద్యోగాల ప్రకటన మరియు చేనేత బంధు ప్రకటన చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ మరియు ఏంఎల్ఏ సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలబి షేకం చేసి టపాకాయలు పేలుస్తూ నిర్వహించిన సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న తెరాస యూత్ నాయ కులు దావ సురేష్, డా. భోగ ప్రవీణ్. ఈ సంధర్బంగా మన బీళ్లకు నీళ్లొచ్చినయంటే మన నిధులు మనకు ఉన్నయంటే మన కొలువులు మనకు దక్కుతున్నయంటే కారణం ఒక్కడే అని, నిరుద్యోగులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



తీపి కబురు అసెంబ్లీ వేదికగా భారీ ఎత్తున 91,142 ఉద్యోగాల భర్తీకి ప్రకటన ఎంతో హర్షణీయమని, ఇప్పుడు యావత్ తెలంగాణ రాష్ట్రం యువత సంబురాలు చేసుకుంటోందన్నారు. అలాగే చేనేతలకు చేనేత బందు ప్రకటించినందుకు వారికి కృతజ్ఞతలు తె లియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు కత్రోజు గిరి, టీ ఆర్ఎస్వీ అధ్యక్షుడు ఎంఏ. ఆరిఫ్, తెరాస పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావ్, సోషల్ మీడియా అధ్యక్షుడు అలిశెట్టి వేణు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, కౌన్సిలర్లు, తెరాస నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

**మెట్‌పల్లిలో.....**

మెట్ పల్లి పాత బస్టాండ్ లో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన 91142 పోస్టులు, 11103 కాంట్రాక్టు పోస్టులు రెగ్యులర్ చేశారు. మిగిలిన 80039 ఉద్యోగాలకు నోటిఫికేషన్. అసెంబ్లీలో కెసిఆర్ ప్రకటన రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో 80 వేల పైచిలుకు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తూ ప్రకటన చేయడం జరిగింది. కావున మెట్పల్లి పట్టణ పాత బస్టాండ్‌లో టిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటా నికి పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు ఏఎంసి చైర్మెన్ సుధాకర్ గౌడ్, రానవేణి సత్యనారాయణ పట్టణ కార్యదర్శి కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, కౌన్సిలర్ బంగారు కిషోర్, అంగడి పురుషోత్తం, టిఆర్ఎస్ యూత్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్ .సోమిడి రఘు. ఎనగందుల మనోజ్, మోరం తేజ, వేసవిని గణేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ కథలాపూర్ మండల కేంద్రంలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి సంబురాల్లో పాల్గొన్న మండల అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్, ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్, జిల్లా రైతు సమన్వయ సమితి ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రావు, సర్పంచులు బొమ్మెన గ్రామ సర్పంచ్ పిడుగు లావణ్య తిరుపతి రెడ్డి, ఎం జి రెడ్డి, గాండ్ల వీణ సామి, ప్రతాపరెడ్డి, వసంత నరేందర్ రెడ్డి, సరోజ సీతారాం, ఎంపీటీసీలు దొప్పల హైమావతి జలంధర్, గంగం దేవేంద్ర గంగారెడ్డి, కోఆప్షన్ రఫీ, టీఆరెఎస్ నాయకులు మంచాల మహేష్, సంజీవ్, జలంధర్







కార్యకర్తలు తదితరులు.

**కొడిమ్యాలలో....**

కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో నిరుద్యోగులకు 91,142 ఉద్యోగాలు బర్తీ చేస్తున్నందుకు 80,139 ఉద్యోగాలకు నేటి నుండే నోటిఫికేషన్ విడుదల చేస్తూ 11,103 కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నందుకు గాను కొడిమ్యాల మండ తెరాస మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు అంకం రాజేశం, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, తెరాస యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు రొద్దశరత్, పర్లపల్లి ప్రభుదాస్, ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కొలాపురం రమేష్, మీడియా సెల్ అధ్యక్షుడు గుండు రాజుకుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు శుఖూర్, వాణిజ్య సెల్ మండల అధ్యక్షుడు రాగి రఘు నందన్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కిషన్ నాయక్, వార్డు సభ్యులు మొగిలి రాకేష్, దీకొండ చంద్రశేఖర్, యువ నాయకులు అనుమాండ్ల అజయ్ రెడ్డి, యూసుఫ్, గ్రామాల శాఖ అధ్యక్షులు చెల్ల లక్మణ్, మొర్రి అశోక్, నాయకులు బైరి వెంకటి, నవీన్, తైదల శీను, నర్సయ్య, గుండు రమేష్, బొడ్డు ప్రవీణ్, గుండు శంకర్, ఆనంద్, గుండు శీను, గౌడ అజయ్, రవితేజ, యువకులు పాల్గొన్నారు.

**కొడిమ్యాల జూనియర్ కళాశాలలో......**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ... బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ వివిధ శాఖల్లో పని చేస్తున్నటువంటి 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లు చారిత్రాత్మకమైన నిర్ణయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ కి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, ప్రభాకర్, జయపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, భాస్కర్, సుమన్, జయశీల, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

**తరిగొప్పుల మార్చి 09 (ప్రజామంటలు):** మండల కేంద్రము లో మొన్నటి రోజు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో కక్షపూరితంగా భారతీయ జనతా పార్టీ




ముగ్గురు ఎమ్మెల్యే లను సభ నుండి సస్పెండ్ చేయడం రాజ్యాంగ స్ఫూర్తికే వ్యతిరేకంగా జరిగిందని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల కేంద్రంలో గల రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నియం తలా వ్యవహరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనకు నిరసనగా బుధవారం నాడు తరిగొప్పుల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... దుబ్బాక, జిహెచ్ యంసి, హుజురాబాద్ ఎన్నికల్లో ఓటమి తర్వాత అధికార టిఆర్ఎస్ పార్టీకి, ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఎలా ఎదుర్కొవాలో తెలియక ఇష్టం ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారని, మొన్న రాజ్యాంగాన్ని మారుస్త నని, మరియు గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం చేస్తా అని చెప్పి ఇవాళ ప్రజాలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యే లను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయటం విడ్డురంగా ఉందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అవినీతిని ప్రశ్నిస్తారనే భయంతో సస్పెండ్ చేశారని ముగ్గురు ఎమ్మెల్యే లను తట్టుకోలేనోడు దేశ్ కి నేత ఎలా అవుతారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే లను సస్పెండ్ చేయటం ప్రజాస్వామ్యనికి మాయని మచ్చ అని, తెలంగాణ ప్రభుత్వ పరిస్థితి ప్రస్తుతం దింపుడు గల్లం ఆశలతో ఉందని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ పోరాటం ఆగదని అధికార పార్టీని కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేస్తామని అన్నారు, వెంటనే మా బీజేపీ ఎమ్మెల్యేలను శాసనసభ సమావేశానికి స్వాగతించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని అన్నారు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సందర్భంలో మమ్మల్ని పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని నియంతలా వ్యవహరిస్తూ అక్రమంగా అరెస్టు చేయడం మీ దివాళాకోరు తనానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షులు కోన్నె రాజు, తకొక్కుల శ్రీనివాస్, జిల్లా కిసాన్మోర్చా ఉపాధ్యక్షులు ఏడేల్లి రాం నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు అర్జుల అంజిరెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడు జంగా వీరకుమార్, ఉపాధ్య క్షుడు రాజు యాదవ్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు ముడావత్ రాజునాయక్, జిల్లా గిరిజన మోర్చ నాయకులు అలపతి నాయక్, బూత్ అధ్యక్షులు లక్పతి నాయక్, ప్రవీణ్నాయక్ తరిగొప్పుల మండల సోషల్ మీడియా కన్వీనర్ కల్వకుంట్ల రాజేందర్ పాల్గొన్నారు.

# తాహసిల్దార్‌కు మెమోరాండం సమర్పణ

**చిగురుమామిడి మార్చి 09 (ప్రజామంటలు):** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం చిగురుమామిడి మండల కమిటీ ఆధ్వర్యంలో చిగురుమామిడి తాసిల్దార్ మోబినొద్దిన్ గారికి విశ్వబ్రాహ్మణ సమస్యల గురించి హక్కుల సాధన గురించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇందులో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, విశ్వబ్రాహ్మణులకు 2000 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి, ధమశ ప్రకారం రాజకీయంగా సీట్లు కేటాయించాలి, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మ కు ఐదు వేల రూపాయల పింఛన్ ఇవ్వాలి. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి, ఆయా పనులు చేసుకునే విశ్వబ్రాహ్మణులకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలి. ఉప్పల్ భగయిత్ లో కేటాయించిన స్థలంలో భవన నిర్మాణం చేపట్టాలి, విశ్వ బ్రాహ్మణ పురోహితులను దేవాలయంలో పురోహితులుగ నియమించాలి, ప్రతి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలి, వడ్రంగుల పై అటవీ శాఖ దాడులు స్వర్ణకారుల దొంగ బంగారం పేర పోలీసుల దాడి నుండి రక్షణ కల్పించాలి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదా చారి, ఉపాధ్యక్షులు బాలకృష్ణమాచారి, చెల్లోజు బ్రహ్మచారి, కోశాధికారి గుగ్గిల్ల వేణుమాధవ్, కమిటీ సభ్యులు చొప్పదండి శ్రీనివాస్, ప్రశాంత్, సూర్యప్రకాష్, రంగు రాజేందర్, గొల్లపల్లి తిరుపతి అనువోజు చిరంజీవి, వడ్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





### మెట్‌పల్లి లయన్స్ క్లబ్‌లో
# మహిళా దినోత్సవం వేడుకలు

**మెట్ పల్లి మార్చి 09 (ప్రజామంటలు):** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిన్న సాయంత్రం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్, మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మేజిస్ట్రేట్ పి. పద్మావతి, మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ, ఎక్సైజ్ సీఐ రాధ, మరియు మున్సిపల్ మేనేజర్, తహసిల్దార్ కార్యాలయం ఆర్ ఐ., ఎంఈఓ, ప్రముఖ డాక్టర్, ఆర్.పి వారిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పది మంది మహిళ పేదలకు చీరలు పంపిణీ చేశారు. మెజిస్ట్రేట్ పి పద్మావతి మాట్లాడుతూ.... లయన్స్ క్లబ్ సేవలు విన్నాను గానీ ఇప్పుడు ప్రత్యేకంగా పేదలకు చీరల పంపిణీ చూశానని అదేవిధంగా ఇంత మంది మహిళలకు సన్మానం చేయడం సంతోషకరమని మహిళా దినోత్సవాన్ని పండుగ చేసుకోవడం మహిళలు మరవలేనిది రోజుగా ఉన్నదని ఇటువంటి గౌరవం రోజు ప్రతిరోజు మహిళలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్, కార్యదర్శి సబ్బని చంద్రశేఖర్, గడ్డం శంకర్ రెడ్డి, తుకారాం, కోట విజయ్ తిరుమల చారి, రాకేష్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు జలపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బిజెపి నిరసన

**ధర్మపురి మార్చి 09 (ప్రజామంటలు):** బిజెపి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసినందుకు నిరసనగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో బిజెపి నిరసన వ్యక్తం, చేసి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవన్ మాట్లాడుతూ సభలో బీజేపీ ఎమ్మెల్యేల ను



ఎదుర్కోలేక వారు లేవనెత్తే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేక ఈటెల రాజేందర్ ఎన్నికల్లో గెలిచి మళ్ళీ అసెంబ్లీ లోకి అడుగు పెట్టడంతో ఆయనను చూసే ధైర్యం లేక ఇలాంటి రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ దిగుతున్నాయి అని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యేల సస్పెండ్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇందులో జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బండారి లక్ష్మణ్, నరెడ్ల శంకర్, వెలుగు గంగాధర్, గాంద్రపు రమేష్, నెరేళ్ల రాములు, గడ్డం శంకర్, నలుమాసు వైకుంఠం, ఆకుల శ్రీనివాస్, ముడుసుల రాజేందర్, డివిటి శ్రీధర్, సంగీ రాజేష్, సిహెచ్ శ్రవణ్, కాశెట్టి హరీష్, వీర వేణి వెంకటేష్, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### విద్యార్థులు, యువతకు అభినందనలు : మంత్రి కొప్పుల ఈశ్వర్



**హైదారాబాద్ మార్చ్ 09 (ప్రజామంటలు):** తొంబై వేల ఉద్యోగాలను నియమించడానికి ప్రకటన చేసిన ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రజల కిచ్చిన మాటను నిలబెట్టుకున్న కెసిఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 11 వేల 103 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరిస్తూ, 80 వేల 39 ఉద్యోగుల భర్తీకి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ విధాన ప్రకటన చేయడం హర్షణీయం. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉద్యమ కాలంలో ప్రజలకు మాట ఇచ్చిన విధంగా విద్యుత్, నీటి సమస్యలను కెసిఆర్ శాశ్వతంగా పరిష్కరించారని మంత్రి కొప్పుల ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలలో 95 శాతం స్థానికులకే దక్కే విధంగా జోనల్ విధానానికి రూపకల్పన చేసి, ఖాళీల భర్తీకి ఆదేశాలివ్వడం సంతోషదాయకమని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యాధికులు, యువత, జీవితంలో గొప్పగా స్థిరపడాల్సిందిగా విద్యార్థులు, యువతను మనసారా కోరుతూ, ఆశీస్సులు అందిస్తున్నట్లు ఈశ్వర్ తెలిపారు.




ఉద్యోగాల ప్రకటనతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ బంధువు అయిన కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి చేసి టపాసులు కాల్చి, సంబరాలు జరిపిన జెడ్పీ చైర్మన్ దావ వసంత

### పట్టణ అభివృద్ధి, పారిశుధ్య పనులను పర్యవేక్షించిన
## అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్

**జగిత్యాల మార్చ్ 09 (ప్రజామంటలు):** అదనపు కలెక్టర్ జగిత్యాల పట్టణములో కొత్త బస్ స్టాండ్, పోచమ్మ వాడ, హనుమాన్ వాడ, శంకులపల్లి, ఓల్డ్ హై స్కూల్ ను మున్సిపల్ అధికారులతో పర్యవేక్షించినారు. అలాగే ప్లాస్టిక్ వాడుతున్న యజమానులకు, రహదారులపై చెత్త వేసే వారికి, హొటల్స్ అపరిశుభ్రముగా ఉన్నవారికి జరిమానా విధించడం జరిగినది. మరల పునరావృతమైతే చర్యలు తీసుకొనుటకు ఆదేశించినారు. అలాగే కొత్త బస్ స్టాండ్ వద్ద రోడ్ పైకి ఎంక్రోచ్ అయిన షెడ్లను తొలగించి, ప్రజల భద్రత దృష్ట్యా రహదారులపైకి ఎంక్రోచ్ అయిన వాటిని వెంటనే



తొలగించుటకు అధికారులకు ఆదేశించడమైనది. శంకుల పల్లి స్మశాన వాటిక మరియు గొల్లపల్లి రోడ్ స్ట్రీట్ వెండర్స్ పనులను పరిశీలించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయుటకు అధికారులను అదేశించినారు. అలాగే ఈ-శ్రమ్‌లో లబ్ధిదారులు అందరిని రిజిస్టర్ చేయించుకొనుటకు అవగాహన కల్పించారని తెలిపారు. ప్రణాళిక బద్ధముగా పారిశుధ్య నిర్వహణ మరియు అభివృద్ధి పనులను నిర్వహించలని అధికారులకు తెలిపారు. పట్టణ ప్రజలు వార్షిక సం. ము చివరికి వచ్చిన దృష్ట్యా ఇంటి పన్ను బకాయిలు సకాలములో చెల్లించి పట్టణ అభివృద్ధి సహకరించాలని తెలిపారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి, డి.ఈ. రాజేశ్వర్, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ మరియు మెప్మా సిబ్బంది ఉన్నారు.

# భవిష్యత్ రాజకీయానికి నేటి ఫలితాలే కీలకం !

ఎంతో ఉత్సాహంగా ఆసక్తిగా నేడు వెల్లడయ్యే ఐదురాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై దేశం యావత్తూ ఎదురు చూస్తోంది. ఈ ఫలితాల మాటున బిజెపి భవితవ్యం ఆధారపడి ఉంది. ఆలాగే ప్రత్యామ్నాయ రాకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఆధారపడి ఉంది. ఇవి కేవలం ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు గానే ప్రజలు చూడడం లేదు. ఇప్పటికే తెలంగాణ సిఎం కెసిఆర్ గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నుతున్నారు. పలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తే ..రాష్ట్రపతి ఎన్నికతో మొదలు పెట్టి మోడీని ఢీకొనాలని చూస్తున్నారు. మోడీని నిలువరించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలని చూస్తున్నాయి. అందుకే ఈ ఫలితాలకు ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు ఏడు విడతలుగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ సోమవారం అంటే 7వ తేదీన ముగిసింది. గురువారం అంటే 10వ తేదీన కౌంటింగ్ జరిగి ఫలితాలు వెలువడనున్నాయి. ప్రధానంగా ఉత్తరప్రదేశ్ ఎన్నికలపై అంతా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్, ఎస్పీల భవితవ్యం ఎలా ఉండబోతున్నదో కూడా తెలియనుంది. యూపిలో ప్రియాంక ప్రభావం ఎలా ఉండబోతున్నదనేది కూడా ఆసక్తిగా మారింది. యూపిలో కాంగ్రెస్ ప్రభావంతో ప్రియాంక రాజకీయ భవిష్యత్ కూడా ఆధారపడి ఉంది.

పంజాబ్‌లో కాంగ్రెస్ అధికారం నిలబెట్టుకుంటుందా లేదా అన్నది కూడా ఆసక్తిగా మారింది. అంతేగాకుండా ఢిల్లీకి పరిమితం అయిన ఆప్ పంజాబ్‌లో పాగా వేయబోతోందన్న సర్వేలు ఆసక్తి కలిగిస్తున్నాయి. అలాగే రానున్న రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఈ ఫలితాలు కీలకం కాబోతున్నాయి. మోడీ సర్కార్ ఆధ్వర్యం లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల పనితీరుకు కూడా ప్రజల తీర్పు ఎలా ఉండడబోతోందన్న ఆసక్తి నెలకొంది. ఇన్ని రకాల ప్రశ్నలకు ఈ ఫలితాలు సమాధానం చెప్పబోతున్నాయి. ఉత్తరాఖండ్,గోవా,మణిపూర్, ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం బిజెపి ప్రభుత్వాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టుకుంటుందా అన్న ఆసక్తి నెలకొంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి పాలనకన్నా మోడీ ప్రభావం ఎలా ఉంటుందన్న ఆసక్తి కూడా నెలకొంది. అయితే ఇప్పటికే వివిధ సంస్థలు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. యూపిలో సీట్లు కోల్పోయినా బిజెపి అధికారం దక్కించుకుంటుందని సర్వేలు అన్నీ వెల్లడించాయి. ఇదే క్రమంలో అక్కడ ఎస్పీ బాగాపుంజుకుంటుందన్న వార్తలు కూడా వస్తున్నాయి. 2017 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 2022 అసెంబ్లీ ఎన్నికలలో సమాజ్ వాది పార్టీ సంఖ్యాబలం పెద్ద ఎత్తున పెరుగుతుందని సర్వేల అంచనాలు చెబుతున్నాయి. ఆ పార్టీ 47 సీట్లనుంచి 150 సీట్ల వరకు పెంచుకునే అవకాశాలున్నాయని వివిధ మీడియా సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. భారతీయ జనతా పార్టీకి గతంతో పోలిస్తే కొన్ని సీట్లు తగ్గుతాయని, అయినా అధికారం నిలుపుకుంటుందని చెప్పాయి. మిగతా పార్టీలు నామమాత్రంగానే సీట్లు సాధిస్తాయని, అవి 20 నుంచి 30 సీట్ల వరకే సాధించవచ్చునని అంచనా వేశాయి. నిజానికి ఎగ్జిట్‌పోల్స్‌కూ, అంతకు ముందు ఇవే మీడియా సంస్థలు ప్రకటించిన ఓపీనియన్ పోల్స్, సర్వేల కూ పెద్ద తేడా లేదు. ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించిన అంకెలు అభిప్రాయాలే కాని నిజమైన ఫలితాలకు సూచికలు కాకపోవచ్చని గతంలో పలుమార్లు రుజువయ్యింది. 2017లో ఇవే మీడియా సంస్థలు బిజెపి అధికారం చేరువలోకి రాదని, సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు 150 కంటే ఎక్కువ సీట్లే వస్తాయని చీల్చుకుంటే తమకే లాభమని ఈ రెండు పార్టీలు అంచనావేస్తున్నాయి. కులాలు చీలిపోయి, ఆయా కులాల కు చెందిన వివిధ రాజకీయ పార్టీలు పోటీ చేస్తే ఓట్లు



తేల్చాయి. కానీ బిజెపి 312 సీట్లు, ఎస్‌పి,కాంగ్రెస్ 54 సీట్లు సాధించడంతో అంతా తలకిందులయ్యాయి. తమిళనాడులో గతంలో జయలలిత విషయంలోనూ ఎగగ్జిట్ పోల్స్ తలకిందులయ్యాయి. 2017 ఎగ్జిట్ పోల్స్ విఫలమయి నందువల్ల ప్రస్తుత ఎగ్జిట్‌పోల్స్ విఫలమవుతాయని లేదదా సఫలం అవుతాయని చెప్పడానికి వీలులేదు. నిజానికి ఉత్తరప్రదేశ్÷–లో వివిధ కులాలు సమాహారం. అక్కడ కుల ప్రభావం ఎక్కువ. వివిధ కులాలు సంఘటితమయితే బిజెపి గెలుపు కష్టమని ఎస్పీ,కాంగ్రెస్ పార్టీలు ఆశగా ఉన్నాయి. బిఎస్పీ కూడా ఓట్లు చీలిపోయి విజయం సాధించే ఫార్ములాను ఉత్తరప్రదేశ్ లో బిజెపి అనుసరించింది. బిఎస్‌పి దాదాపు పోటీలో లేదని, బిజెపి, బిఎస్‌పిల నుంచి యాదవేతర ఓబీసీలు, జాతవేతర దళితుల నేతలు సమాజ్‌వాది పార్టీకి వలస వెళ్లారని ప్రచారం సాగింది. ఈ పరిణామాలే కాక సాగు చట్టాలపై జరిగిన ఉద్యమాలు, అధిక ధరలు, పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలు, అయిదేళ్ల బిజెపి పాలనపై వ్యతిరేకత చూపుతున్నాయి. ఇక్కడ సిఎం యోగి కన్నా మోడీపైనే వ్యతిరేకత ఎక్కువగా ఉంది. అందుకే బిజెపి గెలుపు అంత సులువు కాదన్న అంచనాలో కాంగ్రెస్,ఎస్పీలు ఉన్నాయి. ఇంత జరిగినా అఖిలేశ్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిచే దిశగా యూపీ ఎన్నికలు సాగలేదని అంతా ఒప్పుకుంటున్నారు.

బిజెపికి పూర్తిగా అనుకూలంగా ఉన్న అగ్రవర్ణాల ఓట్లు యదాతథంగా ఆ పార్టీకే పడడం, యాదవేతర ఓబీసీలు కొందరు ఎస్‌పి వైపు మొగ్గి చూపినా అఖిలేశ్ నాయకత్వం పట్ల పూర్తిస్థాయి భరోసా దక్కలేదని తెలుస్తోంది. కేవలం హిందుత్వ భావోద్వేగాల వల్లే నిలదొక్కుకోలేమని బిజెపి గ్రహించి మిగతా కులాల వారిని కూడా అక్కున చేర్చుకుంది. తొలుత కాంగ్రెస్ ఓటు బ్యాంకును తర్వాత ప్రాంతీయ పార్టీల ఓటు బ్యాంకును బిజెపి మెల్లగా తనవైపు తిప్పుకుంది. దీనికి తోడు యూపిలో యోగి ఆదిత్యనాథ్ పాలనా విదానాలపై ప్రజల్లో బాగా భరోసా పెరిగింది. అందుకే ఇక్కడ ఫలితాలపై బిజెపి ఆశగా ఉంది. గోవాలో కాంగ్రెస్‌తో పోటీ పడక తప్పదని అంటున్నారు. ఉత్తరాఖండ్‌లో అదే పరిస్థితి ఉంది. ఇక పంజాబ్‌లో బిజెపికి పెద్దగా ఆశలు లేవు. మొత్తంగా ఈ ఫలితాల ఆధారంగా రాష్ట్రపతి ఎన్నికల్లో ఏ పక్షం వారు విజయం సాధిస్తారన్నది తేలనుంది. అంతేగాకుండా రానున్న సార్వత్రిక ఎన్నికలపైనా ఫలితం చూపనుంది. అందుకే ఈ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఫలితాల ప్రభావం ఎలా ఉంటుందో అన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. పలు రాజకీయ సమీకరణాలకు ఈ ఫళితాలు ఆధారం కానున్నాయి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.


# ప్రాయశ్చిత్తం

పార్వతీపురం అనే ఊరిలో చంద్రకాంత్ అనే లక్షాధికారి ఉండేవాడు. ఈయనకు ఓ కొడుకు అతని పేరు ఆకాష్. ఇదే ఊరిలో మల్లయ్య అనే పేదవాడు నివసిస్తుండేవాడు. అతను చాలా నిజాయితీపరుడు. చంద్రకాంత్ దగ్గర మల్లయ్య పని చేస్తుండేవాడు. మల్లయ్య కు ఓ కొడుకు అతని పేరు రాము. ఆకాశ్ , రాము ఇద్దరూ ఒకే పాఠశాలలో చదువుకుంటున్నారు.

చంద్రకాంత్ కొడుకుని బాగా చదివించి మంచి ప్రయోజకుడిని చేయాలని తపన పడేవాడు. కానీ..! ఆకాశ్ కి చదువంటే ఇష్టం ఉండేది కాదు. కొడుకుని చూసినప్పుడల్లా వీని భవిష్యత్ ఏలా ఉంటుందోనని బాదపడేవాడు.

మల్లయ్య కొడుకు చదువులో మొదటి స్థానంలో ఉండేవాడు. చంద్రకాంత్ కి రాము అంటే ఇష్టం. రాముని ఎప్పుడూ పోగుడుతుండేవాడు.

నాన్న రామును మెచ్చుకోవడాన్ని చూసిన ఆకాశ్, రాము పై కోపం పగ పెంచుకోసాగాడు. రాము పై కోపం తో ఎలాగైనా మల్లయ్యను ఇంట్లో నుంచి వెల్లగొడితే రాము పీడ పోతుందని




ఆకాశ్ నిర్ణయించుకున్నాడు. ఓరోజు మల్లయ్య చంద్రకాంత్ ఇంట్లో చెట్లకు నీళ్లు పెడుతూ చొక్కాను చెట్టుకు తగిలించాడు. దీన్ని గమనించిన ఆకాశ్ డబ్బులు తీసుకొచ్చి మల్లయ్య చొక్కా జేబులో పెట్టి ఇంట్లోకి వెళ్లి పోయాడు.

నాన్న మల్లయ్య మన ఇంట్లో డబ్బులు దొంగతనము చేశాడని తండ్రితో చెప్పాడు. ఇది విన్న చంద్రకాంత్ అస్సలు నమ్మలేదు.

కానీ ..! కొడుకు పదే పదే చెప్పడంతో మల్లయ్యను పిలిచి అడిగాడు. నేనే దొంగతనం చేయలేదు. అయ్యా ! అని మల్లయ్య చెప్పాడు.

ఇది విన్న ఆకాశ్ మల్లయ్యను సోదా చేయండి. అప్పుడు తెలుస్తుంది అన్నాడు. మల్లయ్య ను సోదా చేయగా చొక్కాలో డబ్బులు దొరికాయి. మల్లయ్య ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యాడు. చేసేదేమీలేక నెమ్మదిగా అక్కడ నుండి అవమానంతో వెళ్లిపోయాడు.

మర్నాడు కొడుకును తీసుకుని, ఆ ఊరి నుండి మల్లయ్య వెళ్ళి పోయాడు. చంద్రకాంత్ మల్లయ్య కోసం ఊరు మొత్తం వెదికాడు. ఆచూకీ దొరకలేదు. కొంతకాలం తరువాత రాము చదివిన చదువుకు ఫలితంగా కలెక్టర్ అయ్యాడు. రాము చదివిన పాఠశాల వార్షికోత్సవానికి యాజమాన్యం వారు రాముని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమానికి చంద్రకాంత్ కొడుకు తో సహా హాజరయ్యారు. అక్కడ రాముని కలెక్టర్ హోదాలో చూసేసరికి తండ్రీ కొడుకులు ఆశ్చర్యపోయారు. రామును అలా చూసేసరికి ఆకాశ్ కి నేను చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని లోలోన బాదపడుతూ జరిగిన విషయం వాళ్ళ నాన్నకి చెప్పాడు. వెంటనే ఆకాశ్ పక్కనే ఉన్న మల్లయ్య కాళ్ళ మీద పడి నన్ను క్షమించండని ప్రాధేయపడ్డాడు.

" లే బాబు లే" అంటూ ఆకాశ్ ని పైకి లేపి మల్లయ్య క్షమించాడు. నాకు చాలా సంతోషంగా ఉందంటూ... చంద్రకాంత్ రాముని ఘనంగా సన్మానించారు.

రాము ఆకాశ్ ఇద్దరూ మంచి స్నేహితులు అయ్యారు. రాము తన కలెక్టర్ ఆఫీసులో ఆకాశ్ కి ఉద్యోగం ఇచ్చాడు.

– బోనగిరి పాండు రంగ, తొర్రూరు – మానుకోట.

# ఆందోళన కలిగిస్తున్న సింగరేణి ప్రమాదాలు

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధుల నిర్వహణ
## కార్మికుల కుటుంబాల్లో నిత్యం ఆందోళనలే

రామగుండం,మార్చి9 : సింగరేణి కాలరీస్‌లో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరైన రక్షణ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణల మధ్య కార్మికులు నిత్యం జీవితాలతో పోరాడుతూనే ఉన్నారు. వివిధ ఏరియాల్లో నిత్యం జరుగుతున్న ప్రమాదాల కార్మిక కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తు న్నాయి. ఉత్పిత్తి లక్ష్యాలను సాధించే క్రమంలో కార్మికులు రేయిపగలు తేడా లేకుండా శ్రమిస్తుండగా యాజమాన్యం మాత్రం రక్షణ చర్యల పట్ల అప్రమత్తంగా లేకపోవడం, పని ప్రదేశాల్లో భద్రత ప్రమణాలను పూర్తిస్థాయిలో పాటించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికసంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ఐదేళ్లలో భారీ సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి. 2017లో 11 పెద్ద ప్రమాదాల్లో 12మంది కార్మికులు మృతి చెందారు. 2018లో జరిగిన ప్రమాదాల్లో ఏడుగురు కార్మికులు మృతి చెందారు. మొత్తం 190ప్రమాదాలు జరిగాయి. 2019లో 138 ప్రమాదాలు జరగ్గా ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. 2020లో 98ప్రమాదాలు జరగ్గా 12మంది కార్మికులు మృతి చెందారు. 2021లో 104ప్రమాదాలు జరగ్గా 10 మంది కార్మికులు మృతి చెందారు. ఇలా సింగరేణి బొగ్గుగనులు ఆదాయంతో పాటు కార్మికుల రక్తంతో తడిసిముద్దవుతున్నాయి. తమ స్వేదం చిందించి సిరులు కురి పిస్తున్న సింగరేణిలో యాజమాన్యానికి ఉత్పత్తి, లాభాలపై ఉన్న శ్రద్ధ తమ ప్రాణాలను కాపాడే చర్యలపై ఉండటం లేదని



కార్మికులు వాపోతు న్నారు. నిత్యం ఏదో ఒక ప్రమాదాలలో కార్మికులు గాయపడడం కొన్ని సందర్భాలలో ప్రాణాలు కోల్పోవడం నిత్యకృత్యంగా మారుతోంది. సోమవారం రామగుండం ఏరియాలోని ఆంధ్రీయాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులోని 8వ సీమ్ 86వ లెవల్‌వద్ద భూగర్భంలో పైకప్పు కూలిన ఘటనలో ఆరుగురు కార్మికుల ఆచూకీ గల్లంతైంది. సోమవారం రాత్రి వరకు వారి జాడ తెలియకపోవడంపై కార్మిక వర్గంలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వరుస ప్రమాదాలతో ఆందోళనలో కార్మిక కుటుంబాలుగత రెండు దశాబ్దాలుగా రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తులు సాగిస్తూ సింగరేణికి వేలాది కోట్ల లాభాలు సమకూరుస్తున్న సంస్థలో ప్రమాదాలు ఉత్పత్తితోపాటు పోటీ పడుతున్నాయి. నాలుగు నెలల క్రితమే శ్రీరాంపూర్ ఎస్‌ఆర్‌పీ మూడో గనిలో పైకప్పు కూలి నలుగురు కార్మికులు మృత్యువాత పడ్డారు. ఈ సంఘటనలో ఇల్లెందుకు చెందిన బదిలీవర్కర్ రాజు అనే యువకార్మికుడు సైతం మృతి చెందాడు. మణుగూరు ఓసీలో కొద్ది నెలల క్రితమే డంపర్ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. కొత్తగూడెం 7షాప్ట తదితర గనుల్లో జరిగిన ప్రమాదాలు కార్మిక కుటుంబాల్లో తీవ్ర భయాందోళనలు కలిగించాయి.

# వైభవంగా యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రాచీన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 4న ప్రారంభం కాగా, 14 వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 10న స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం జరగనుంది. 11న స్వామివారి తిరు కళ్యాణ మహో త్సవం. 12వ తేదీన స్వామివారి దివ్య విమానం రథోత్సవం జరగనుంది. బ్రహోత్సవాల సందర్భంగా 11 రోజులపాటు బాలాలయంలో స్వామివారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.


యాదాద్రి ( యాదగిరిగుట్ట) తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి – భువనగిరి జిల్లాలోని మండల కేంద్రము. అష్టాదశ పురాణాలలో ఒకటైన స్కంద పురాణంలో ఈ ఆలయం మూలం గురించి ప్రస్తావించబడింది.

విభాండక ఋషి కుమారుడు రుష్యశృంగుడు. ఆయన పుత్రుడు హాద ఋషి. హాదర్షి అని కూడా అంటారు. ఆయన నరసింహ స్వామి భక్తుడు. ఆయనకు స్వామి వారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక కలిగింది. ఆంజనేయ స్వామి సలహా మేరకు చాలా కాలం తపస్సు చేశాడు. ఆ సమయాన ఒక రాక్షసుడు ఆహార అన్వేషణలో అటుగావచ్చి నిశ్చల తపస్సులో వున్న ఈ ఋషిని చూసి తినబోయాడు. అయితే తపస్సులో వున్న ఋషికి తెలియ కుండానే వైకుంఠ నాథుని సుదర్శన చక్రం ఆ రాక్షసుని సంహరించింది. అది చూసిన ఋషి ఆ సుదర్శన చక్రాన్ని పలు విధాల ప్రార్థించి, భక్తులకు ఏవిధమైన బాధలూ కలుగకుండా దుష్ట సంహారం చేస్తూ అక్కడే వుండిపొమ్మని కోరగా ఆ సుదర్శనము అనతి కాలములోనే అక్కడ వెలయబోవుచున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ శిఖరాన షట్కోణాకారాన వెలసి స్వామి దర్శనానికి వచ్చు భక్తులను సదా కాపాడుతూ వుంటానని వరమిచ్చి నట్లు కథనాలు.

యాద మహర్షి తన తపస్సుని కొనసాగించి, స్వామిని ప్రత్యక్షం చేసుకోగా, ఆ ఉగ్ర నరసింహ మూర్తిని చూడలేక శాంత స్వరూపంతో కనిపించమని యాదర్షి కోరగా స్వామి కరుణించి లక్ష్మి సమేతుడై దర్శన మిచ్చి, హాదర్షి కోరిక తీర్చి, శాంత మూర్తి రూపంలోనే లక్ష్మి నరసింహ స్వామి కొండపై కొలువై ఉండి పోయాడు. కొంత కాలం తర్వాత, స్వామివారిని వేర్వేరు రూపాల్లో చూడాలనిపించి యాదర్షి తిరిగి తపస్సు ఒనరించిన ఫలితంగా స్వామి వారు జ్వాలా, యోగా, ఉగ్ర, గండబేరుండ, లక్ష్మీ నారసింహ రూపాల్లో దర్శన మిచ్చాడు. అందుకే ఈ క్షేత్రాన్ని పంచ నారసింహ క్షేత్రం అంటారు. అలా యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. ఆ ఋషి తపస్సు చేసింది, స్వామి ప్రత్యక్షమైంది కొండ క్రింద వున్న పాత లక్ష్మీ నరసింహస్వామి గుడి సమీపంలో అని చెప్తారు. యాద మహర్షి కోరిక మీదే ఆంజనేయ స్వామి యాదగిరిలో క్షేత్రపాల కుడుగా ఉన్నాడు.

క్షేత్రానికి సంబంధించి మరో కథ ప్రకారం ప్రహ్లాదుని రక్షించటానికి, అహోబిలంలో నరసింహస్వామి స్తంభాన్ని చీల్చుకుని వచ్చి హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత ఆ భీకర రూపాన్ని శాంత పరచటం ఎవరికీ సాధ్యం కాక పోగా, దేవతలంతా లక్ష్మీదేవిని ప్రార్థిస్తే ఆవిడ ప్రత్యక్షమై స్వామిని శాంతింప చేసిందట. అప్పుడు ప్రహ్లాదుడు స్వామిని అక్కడే ప్రసన్న రూపంలో కొలువై వుండమని కోరాడుట. అయితే స్వామి అతి భీకర రూపంలో దర్శనమిచ్చిన ఆ ప్రదేశంలో శాంత రూపంతో కొలువై వుండటం లోక విరుద్ధమని అక్కడికి సమీపంలో వున్న యాదగిరిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి అర్చామూర్తిగా లోక కళ్యాణార్థం కొలువు తీరుతానని చెప్పి, లక్ష్మీ సమేతుడై కొండపై గల గుహలో వెలిశారు. ఆయనవెంట ప్రహ్లాదుడూ, సకల దేవతలూ వచ్చి ఆయనతోపాటు ఇక్కడ కొలువుతీరి స్వామిని సేవిస్తూ వచ్చారని చెపుతారు.

చాలామంది భక్తులు ఆరోగ్యం, గ్రహపీడా నివారణ కోసం కొన్నాళ్ళ పాటు ఇక్కడ వుండి విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని సేవిస్తారు. ఇప్పటికీ రోజూ రాత్రుళ్ళు ఆ చుట్టుప్రక్కల కొండలమీద తపస్సు చేసుకుంటున్న ఋషులు విష్ణు పుష్కరి ణిలో స్నానం చేసి స్వామిని అర్చిస్తారని భక్తుల విశ్వాసం. ఋషులు వచ్చేటప్పుడు మృదంగ ధ్వనులు



వినిపిస్తాయట. పాదాల గుర్తులు కొందరు చూశారట. వారు స్వామిని అర్చించిన గంధ పుష్పాదులు కూడా నిదర్శన మంటారు.

మెట్ల మార్గాన వెళ్తే మధ్యలో శివాలయం కనబడుతుంది. ఇక్కడ శివుడు లక్ష్మీ నరసింహస్వామి కన్నా ముందు స్వయంభూ గా వెలిశాడు. ఈ మెట్లు ఎక్కి స్వామిని సేవించిన వారి కీళ్ళ నొప్పులు తగ్గుతాయని భక్తుల విశ్వాసం. యాదగిరి గుట్ట పుణ్య క్షేత్రంలో పాత, లక్ష్మీ కొత్త లక్ష్మీనరసింహ స్వామి వారి రెండు ఆలయాలు ఉన్నాయి.

మరో కథనం ప్రకారం లక్ష్మీ నరసింహస్వామివారు మొదట పాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వెలసి తరువాత కొత్త లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయమునకు గుర్రముమీద వెళ్ళేవారట. ఇప్పటికీ ఆ గుర్రపు అడుగులు ఆదారిన చూడవచ్చు. ఆ గుర్తులు పాత లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం నుండి కొత్తలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము వరకు ఉన్నాయి. పాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నందు, ఆంజనేయ స్వామి వారి ఆలయము కూడా ఉంది. అక్కడ గోడ మీద ఉన్న చిత్రములు చాలా అద్భుతముగా ఉన్నాయి. అక్కడ నుండి కొత్త లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయమునకు వెళ్ళు దారిలో ఆంజనేయ స్వామి వారి మరొక ఆలయము కూడా ఉంది. ఈ ఆలయ గర్భగుడిలో స్వామివారి వద్ద నిత్య జల ప్రవాహము ఉంది. ఆ జలముతోనే నిత్యం స్వామి వారికి అభిషేకం చేస్తారు.

ఏటా శ్రీవారి బ్రహ్మోత్సవములు పాల్గుణ శుద్ధ విదియ రోజున అంకురార్పణతో ప్రారంభమై 11 దినములు జరిగి, పాల్గుణ శుద్ధ ద్వాదశి తో సమాప్తం అవుతాయి. స్వామి వారిని ప్రతిరోజూ ఉదయం, రాత్రి వివిధ అలంకారములతో, శ్రీకృష్ణుడి అలంకారంలో, హంస వాహన లో, వటపత్ర శాయి, పొన్న వాహన సేవలో, గోవర్ధన గిరిధారి అలంకారములో, సింహ వాహన సేవలో, జగన్మోహిని అలంకార సేవలో, అశ్వవాహన సేవలో , శ్రీరామ అలంకార సేవ, గజవాహన సేవ, శ్రీమహావిష్ణు అలంకారం దివ్య విమాన రథోత్సవం లో లలో ఊరేగిస్తారు. మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, శ్రీస్వామి వారి శ్రీపుష్ప యాగం, డోలోత్సవం, శ్రీస్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం, శృంగార డోలోత్సవంతో సేవలు నిర్వహిస్తారు.

దేవాదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ అనీల్ కుమార్ మార్గదర్శకత్వంలో, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి, కార్య నిర్వహణా ధికారి ఎన్. గీత, ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేస్తున్నా రు. కొవిడ్–19 నిబంధన లను అనుసరించి వేడుకలను బాలాల యం లోపలే నిర్వహిస్తారు. ప్రధా నంగా మార్చి 10న – రామ అవతా ర అలంకారం, అశ్వ వాహన సేవ, రాత్రి 9గంటలకు స్వామివారి ఎదురుకొల్లుబీ 11న – హనుమంత సేవ, ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవంబీ 12న – వెండి గరుడవాహన సేవ, రాత్రి 7 గంటలకు, మరియు స్వామివారి రథోత్సవంబీ 13న పూర్ణాహుతి, చక్రతీర్థం, శ్రీవారి పుష్పయాగం మరియు దోపు ఉత్సవం తదితర సాంప్రదాయ కార్యక్రమాల నిర్వహణకు అవసర మైన ఏర్పాట్లు చేసారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి ! ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి9 : మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద– సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే



మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాలెదురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగించాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస– దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను–నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి. నూరేళ్ళ జీవితం– భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి!

# ముందస్తు జాగ్రత్తలతో కిడ్నీలు సురక్షితం

– డాక్టర్ ఎ సంతోష్ కుమార్, సీనియర్ నెఫ్రాలజిస్ట్, కామినేని హాస్పిటల్స్, హైదరాబాద్

హైదరాబాద్, 09 మార్చి (ప్రజా మంటలు) : మారిన జీవన శైలి, ఆహర విధానాలు, జీవితంలో పెరిగిన వేగం, ఒత్తిడి, పెరుగుతున్న శరీర బరువు అన్ని కూడా పూర్తి ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. కిడ్నీ వ్యాధిపై అవగాహన లేకపోవడం వల్లే దేశంలో ప్రతిసంవత్సరం దాదాపు 2 లక్షల మంది వ్యాధిగ్రస్తులు మరణిస్తున్నారని నెఫ్రాలజీ వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 10న ప్రపంచ కిడ్నీ డే సంధర్భంగా తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. కిడ్నీ వ్యాధితో భాధపడుతున్న వారికి జీవితంపై ఆశలు కలించేందుకు అవగాహన, ఆసరా, భరోసా కల్పించాల్సిన భాధ్యత వైద్యులతో పాటు ప్రభుత్వాలపై ఉంది.

శరీరంలో కొవ్వు పేరుకుపోయినప్పుడు కిడ్నీ ల మీద కూడా దాని ప్రభావం పడుతుంది. కోవ్వుల జీవ క్రియలో భాగంగా కిడ్నీ ల మీద కూడా భారం పెరుగుతుంది. శరీరంలో ఏ భాగం సరిగ్గా పనిచేయకపొయిన కిడ్నిలు గుర్తిస్తాయి. ఆ ప్రభావం ఖచ్చితంగా కిడ్నిల మీద ఉంటుంది. బిపి, షుగర్ స్ధాయిలు ఆదుపులో లేకపొయినా చిన్న చిన్న జబ్బులకు యాంటిబయోటిక్ వంటి మందులు వాడినా వాటి ప్రభావం కిడ్నీ ల మీద తీవ్రంగా ఉంటుంది.

కిడ్నీ వ్యాధులను మొదటి, రెండో దశలోనే గుర్తించగలిగితే వ్యాధి తీవ్రం కాకుండా నిరోధించటమే కాకుండా ఆపైన పది-పదిహేను సంవత్సరాల వరకూ ఎటుంటి సమస్యలు ఎదురుకాకుండా జాగ్రతలు తీసుకోవటానికి వీలవుతుంది. తమ విభాగంలో కిడ్నీ వ్యాధుల చికిత్సతోపాటు మూత్రపిండాల మార్పిడి



శస్త్రచికిత్సకు సంబంధించి అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి మూడు, నాలుగు దశలో చికిత్స చేయించుకోని పక్షం కొందరిలో తీవ్రమైన గుండెపోటుకు దారితీసే అవకాశం ఉంది. అందువల్ల కనీసం మూడు, నాలుగు దశలలో చికిత్స ప్రారంభించితే హఠాత్తుగా గుండెపోటుకు గురికాకుండా కాపాడుకోవటం, వ్యాధి మరింత ముదరకుండా జాగ్రత్తపడేందుకువీలవుతుందని కామినేని హాస్పిటల్స్ సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఎ సంతోష్ కుమార్ వివరించారు.

చికిత్స కంటే నిరోధించటమే ఉత్తమం అన్న నియమం కిడ్నీ వ్యాధుల విషయంలో చాలా ముఖ్యమైనది. మూత్రపిండాల పనితీరును దెబ్బదీయటంలో ముందున్న మధుమేహ, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊభకాయం వంటి వ్యాధులనుంచి కాపాడుకోవటం పరోక్షంగా ఇందుకు తోడ్పడుతుంది. ఈ వ్యాధులకు సంబంధించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడుతుండటం ద్వార వాటి దుష్ప్రభావం మూత్రపిండాలపైన పడకుండా చూసుకోవచ్చు. వారానికి కనీసం అయిదు రోజుల పాటు కనీసం అరగంటపాటు వ్యాయామం చేయటం, కొవ్వు పదార్థాలు తక్కువ, కాయగూరలు – పండ్లు ఎక్కవగా ఉండే ఆహారం తీసుకొంటూ శరీరం బరువు పెరుగకుండా జాగ్రత్త వహించాలి.



# యూపిలో తేలనున్న బలాబలాలు

మొదటిపేజీ తరువాయి..

సాగడం లేదని తేలిపోయింది. ఇదే సందర్భంలో యోగి ఆదిత్యనాథ్, మోదీ విధానాలు, నిర్ణయాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత బిజెపిని ఓడించేంత ప్రబలంగా మారలేదని అంటున్నారు. అయిష్టంగానే చాలామందది బిజెపికి ఓటు వేశారని ప్రచారం జరిగింది. దీనికి కారణం అవినీతి రహిత పాలన ఓ కారణం అయితే , యోగగీ అద్భుత నాయకత్వం కూడా కారణమని చాలామంది భావించారు. 2012-17 మధ్య కాలంలో అఖిలేశ్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం యాదవులు- ముస్లింలు కేంద్రంగా పాలన జరిగిందని, అప్పటి దుష్పరిపాలన ఫలితాల ప్రభావం ఇతర వర్గాలపై ఇప్పటికీ ఉన్నదన్న ఆరోపణలు వచ్చాయి. అయితే కేవలం ఆదిత్యనాథ్‌కే వదిలేస్తే బిజెపి యూపీలో విజయం సాధించలేకపోవచ్చునని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా రంగంలోకి దిగి చివరి వరకూ జనం మధ్యలో ఉండడం, అనేక రాజకీయ చర్యలు తీసుకోవడం, వివిధ వర్గాలకు చెందిన ప్రజల భావోద్వేగాలను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నాలు తీవ్ర చేశారు. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు నిజమైతే యూపీలో బిజెపికి సరైన ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందుం చడంలో ప్రతిపక్షాలు విఫలం అయినట్లే. కేంద్రంలో మోదీ విధానాలు, ఆదిత్యనాథ్ అయిదేళ్ల పాలన పట్ల వ్యతిరేకతనే ప్రతిపక్షాలు ఉపయోగించుకోలేక పోయాయని అంటున్నారు. జాతీయస్థాయిలోను, వివిధ రాష్టాల్లోను బిజెపిని ఎదుర్కోవడానికి కొత్త ఎజెండాను, వ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉన్న తరుణంలో యూపిలో ఐక్యత సాధించలేక పోయారు. యూపీలో బిజెపి గెలిచినంత మాత్రాన 2024లో బిజెపికి బలమైన ప్రత్యామ్నాయం రాదని చెప్పలేమని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వాదనగా ఉంది. ఈ ఫలితాలు వేరు..రేపటి సార్వత్రిక ఎన్నికలు వేరన్న సిద్దాంతంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఆయన వాదనను సిఎం కెసిఆర్ కూడా నమ్ముతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో బిజెపి మరోసారి గెలిచినా తన వ్యూహాలను ముందుకు తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు సమాయత్తమైన ప్రాంతీయ పార్టీల నేతలు ఇప్పుడు కాంగ్రెస్ గొడుగు కింది మళ్లీ ఏకం కావాల్సిన ఆగత్యం మాత్రం తప్పదు. దేశంలో అన్ని ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాల తీరు తెన్నులను ప్రజలు చూస్తున్నారు. వీరిని నమ్మేంతగా లేదు. సమర్థ పాలన కారణంగానే బిజెపి వైపే మొగ్గు చూపడం ఇందుకు కారణాలుగా భావిస్తున్నారు. బిజెపిని మనువాద పార్టీ అని విమర్శించిన బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఆ పార్టీతో చేతులు కలిపి ముఖ్యమంత్రి అయ్యారు. 1985లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో 269 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ సంఖ్యాబలం 1989లో 94 సీట్లకు, 1991లో 46 సీట్లకు పడిపోవడానికి కారణం రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్న నిర్ణయాలు కారణమైతే బిజెపి బలపడడానికి కాంగ్రెస్ వైఫల్యమే కాదు, బిసి-దళిత ఐక్యత విఫలం కావడం కూడా కారణంగా చెప్పుకోవాలి. ఏ సమీకరణలైతే నాడు యూపీలో ప్రాబల్యం పెంచుకోవడానికి బిజెపికి ఉపయోగపడ్డాయో, ఇప్పుడూ అవే సమీకరణలు పార్టీకి ఉపయోగ పడుతున్నాయి. ఈ క్రమంలోనే మరోమారు యోగి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఏ మేరకు విపక్షాలు ఐక్యత సాధిస్తాయో అన్నది సర్వత్రా ఉత్కంఠగామారింది.

కౌంటింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం భారీ ఏర్పాట్లు చేసింది. గురువారం ఉదయం 8గంటలకు కౌంటింగ్ మొదలు కానుంది. అన్ని పార్టీలు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల్లో రాజకీయ అభ్యర్థుల భవితవ్యం ఈనెల 10న తేలిపోనుంది. కాగా ఇటీవల పలు ఎగ్జిట్ పోల్స్ పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుస్తుందని నివేదికలు ఇచ్చాయి. మొత్తం 117 స్థానాలకు ఆప్ 70 నుంచి 100 స్థానాల వరకు గెలుచుకుంటుందని టైమ్స్ నౌ, ఇండియా టుడే, చాణక్య సంస్థలు చెప్పగా.. ఏబీపీ-సీ ఓటర్ మాత్రం ఆప్ 57, కాంగ్రెస్ 26, అకాలీదళ్ 24, బీజేపీ 10 గెలుచుకుంటుందని వెల్లడించింది. కానీ గెలుపు ఎవరిదో ఈనెల 10న స్పష్టం కానుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలపై యావత్ దేశం దృష్టి సారించింది. దీంతో ఇక్కడి రాజకీయ భవిష్యత్తుతో పాటు 2024 సంవత్సరంలో జరిగే లోక్‌సభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతాయి. గురువారం సాయంత్రానికి ఈ రాష్టాల్లో అధికారం ఎవరిది అన్నది తేలనుంది. అటువంటి పరిస్థితిలో, ఫలితాలకు ముందు, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్లలో ఎన్ని అసెంబ్లీ స్థానాలు, సంపూర్ణ మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏ పార్టీకి ఎన్ని సీట్లు అవసరమో లెక్కలేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్‌లో 403 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ అధికారం పీఠం దక్కాలంటే, పూర్తి మెజారిటీ పొందడానికి, ఏ పార్టీకి అయినా 202 సీట్లు అవసరం. ఇక్కడ అధికార భారతీయ జనతా పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, బహుజన్ సమాజ్‌వాదీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. పంజాబ్‌లో అత్యంత గందరగోళం నెలకొంది. పంజాబ్‌లో 117 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ మెజారిటీకి అవసరమైన సంఖ్య 59. ఇక్కడ అధికార కాంగ్రెస్, అకాలీదళ్, శిరోమణి అకాలీదళ్, బీజేపీ, ఆప్ పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఉత్తరాఖండ్ పంజాబ్ లాగే ఉత్తరాఖండ్ కూడా గతేడాది చాలా అస్థిరతను చవిచూసింది. అధికార పార్టీ బీజేపీ గతేడాది ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చింది. ఇక్కడ 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా మెజారిటీ మ్యాజిక్ ఫిగర్ 36. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంది,. గోవా చిన్న రాష్ట్రమైనప్పటికీ గోవా ఎన్నికల సమీకరణం చాలా ఆసక్తికరంగా మారింది. గత రెండేళ్లుగా ఇక్కడ రాజకీయంగా ఎన్నో ఎత్తుపల్లాలు కనిపించాయి. రాష్ట్రంలో 40 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఇక్కడ మెజారిటీకి 21 సీట్లు అవసరం. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ. ఇక్కడ అప్పుడే క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయి. మణిపూర్ మణిపూర్‌లో 60 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఇక్కడ మెజారిటీ కోసం 31 సీట్లు గెలవాలి. గత ఎన్నికల్లో అత్యధికంగా 21 సీట్లను గెలుచుకోవడం ద్వారా, ఎన్‌పిఎఫ్, ఎన్‌పిపి, ఎల్‌జెపితో కలిసి బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# తెలంగాణ ఎన్నో అన్యాయాలకు గురైంది

మొదటిపేజీ తరువాయి..



చేశారని గుర్తు చేశారు. వివక్ష, అన్యాయంతో తెలంగాణ సమాజం నలిగి పోయిందన్న కేసీఆర్.. ఆకలిచావులు, ఆత్మహత్యలు, లక్షల సంఖ్యలో వలసలు గతంలో నిత్యకృత్య మన్నారు. ఉద్యోగాలు రాలేదన్న బాధతో ఉన్న నిరుద్యోగులను.. తెలంగాణ సమాజంలో చూశామన్న కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగదని, అందుకే పిడికెడు మందితో పోరాటం ప్రారంభించానన్నారు.14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ ఏర్పాటు దేశ చరిత్రలో ప్రత్యేక ఘట్టమని గుర్తు చేశారు. హైదరాబాద్ కొంతకాలం దేశంగా పరిగణించబడిందన్నారు. భారత యూనియన్‌లో విలీనమయ్యాక రాష్ట్రంగా మారిందన్నారు. అనంతరం హైదరాబాద్ ఏపీలో అంతర్భాగమైంది కేసీఆర్ అన్నారు. తెలంగాణకు దశబ్దాల తరబడి అంతులేని అన్యాయానికి గురైందన్నారు. తెలంగాణలో ప్రజలు క్షోభ, బాధ అనుభవించారని, తెలంగాణలో ఆకలి చావులు, ఆత్మహత్యలు కూడా చూశామని అంతేకాదు.. నిరాశలో ఉన్న యువత తుపాకులు పట్టి ఉద్యమం చేపట్టిందని కేసీఆర్ అన్నారు. 11 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ కల సాకారమైందని కేసీఆర్ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమం జరిగిందన్నారు. ఇప్పుడు అడ్డం పొడవు మాట్లాడేవాళ్లు గతంలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ భాష, సంస్కృతి వైభవం అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. గతంలో తెలంగాణ భాష మాట్లాడితే జోకర్‌లా చూసేవారని, ఇప్పుడు తెలంగాణ భాష మాట్లాడితేనే సినిమా సక్సెస్ అవుతుందని కేసీఆర్ అన్నారు.

### ఉద్యోగాల ప్రకటనతో కేసీఆర్

# వాగ్దానం నిలిపారు

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఏడేళ్లుగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ఇప్పటికే లక్షా 33 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఇప్పుడు మరో 91 వేల ఉద్యోగాల ప్రకటన చేసిన సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ ఇండస్ట్రీలో కేటీఆర్ చొరవతో 15 లక్షల ఉద్యోగాలు ఇప్పించారన్నారు. ప్రతీ ఏడాది నియమకాలుంటాయని సీఎం చెప్పారన్నారు. యువతకు మంచి చేయాలని కేసీఆర్ కి ఉందన్నారు. దేశాన్ని బాగు చేయాలంటే కేసీఆర్ వల్లనే అవుతుందన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ మాదిరిగా దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయాలన్నారు. దమ్ముంటే బిజెపి కేంద్రం ద్వారా ఉద్యోగ ప్రకటనచేయించాలన్నారు. బిజెపి నేతలను ఇక ఎక్కడిక్కడే నిలదీస్తామని బాల్క సుమన్ అన్నారు. ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇవాళ ఆనందించే రోజు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడటం సరికాదని.. ఉద్యోగాలు సృష్టించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని సూచించారు. భారతీయులు ప్రపంచ స్థాయి కంపెనీలకు అధిపతులుగా ఉన్నారన్న కేటీఆర్.. ప్రపంచ స్థాయి కంపెనీలుగా భారత దేశ సంస్థలు ఎదగాలని ఆకాంక్షించారు. భారతీయ ఉత్పత్తులు అన్ని దేశాలకు వెళ్లేలా మనం ఎదగాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నిజాం కళాశాల స్నాతకోత్సవానికి హాజరైె మంత్రి కేటీఆర్.. కళాశాలలో బాలికల వసతిగృహాన్ని ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పురస్కారాలు ప్రధానం చేశారు. నిజాం కళాశాలలో ఎనిమిదన్నర కోట్ల వ్యయంతో నిర్మించిన బాలికల వసతిగృహాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థిగా జ్ఞాపకాలను నెమరవేసుకున్న కేటీఆర్.. గతంలో ప్రిన్సిపాల్‌కు ఇచ్చిన హామీ మేరకు బాలికల హాస్టల్ నిర్మించామని తెలిపారు. ఇప్పుడు కాలేజీ అభివృద్ధికి రూ.15 కోట్లు కావాలని అడిగారని.. అది కూడా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. నేటి యువత కెరీర్ పరంగా చాలా సీరియస్‌గా ఉందని.. భవిష్యత్‌పై ఓ స్పష్టమైన అవగాహన కలిగి ఆ దిశలోనే విద్యార్థి స్థాయి నుంచి కృషి చేస్తున్నారని కేటీఆర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అన్నారు. ఏడున్నర ఏళ్లుగా చాలా మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు ఉద్యోగాల కోసం. మీరంతా అదృష్టవంతులు. మీరు గ్రాడ్యుయేట్ అవుతున్న రోజే 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ అవుతోంది. నేను గ్రాడ్యుయేషన్‌లో ఉన్నప్పుడు నాకు ఏం చేయాలి.. ఏం కావాలి అనే క్లారిటీ లేదు. కానీ 8వ తరగతి చదువుతున్న నా కూతురికి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న నా కొడుక్కి వాళ్ల లైఫ్‌లో ఏం కావాలి.. వాళ్లు ఏం చేయాలో ఓ క్లారిటీ ఉంది. ఈ జనరేషన్ పిల్లలకు వారి లైఫ్ మీద మంచి క్లారిటీ ఉంది.

దానికి తగ్గట్టుగానే వాళ్లు కోర్సులు ఎంచుకుంటున్నారు. వాళ్ల కలను సాకారం చేసుకుంటున్నారు. ఎవరైనా మీ దగ్గరకు వచ్చి ఫలానా పని మీకు చేతకాదు.. మీ వల్ల కాదు.. మీకు సాధ్యం కాదని చెబితే వాళ్లని నమ్మకండి. మిమ్మల్ని మీరు నమ్ముకోండి. మీరు తలచుకుంటే చేయలేనిది ఏం ఉండదని తెలుసుకోండని కెటిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ విసి డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగాల భర్తీపై సీఎం కేసీఆర్ ప్రకటన చేయడంతో నిరుద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈ అంశంపై స్పందించారు.

ఉద్యోగాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం తడబడిన సందర్భమే లేదని.. ఇప్పటికే 1.56 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని ఆమె గుర్తు చేశారు. మరోవైపు ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగాల కల్పనకు కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని ఆమె స్పష్టం చేశారు. అటు కేంద్రంలో ప్రధాని మోదీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ భర్తీ చేయలేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కోర్టుకు వెళ్లడంతోనే రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ఆలస్యమైందన్నారు. యువతకు అవకాశాలు కల్పించే చిత్తశుద్ధి కేవలం టీఆర్ఎస్‌కే ఉందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ సాధన దినంగా ఎలా మిగిలిపోతుందో.. అలాగే మార్చి 9 కూడా చరిత్రాత్మకంగా మిగిలిపోతుందని కవిత చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించుకుని 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే వచ్చేలా తాము చర్యలు తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర యువత ప్రయోజనాలను పరిరక్షించుకోవడం జరిగింది కాబట్టి ఈ అంశం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కెసిఆర్ అన్నీ ఆలోచించి నిరుద్యోగులకు న్యాయం జరగాలన్న సంకల్పంతోనే ఈ ప్రకటన చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రశంసలు కురిపించారు. ఉద్యోగ అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని.. 80,039 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కేసీఆర్ చేసిన ప్రకటనపై జగ్గారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీ ప్రకటనపై వ్యక్తిగతంగా హర్షం వ్యక్తం చేస్తున్నానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. సీఎంను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతానని చెప్పారు. హౌసింగ్ విభాగాన్ని మళ్లీ తెరవాలని సీఎంను కోరుతానని వెల్లడించారు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం మిగతా పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ విషయంలో తమ పార్టీలో భిన్నాభిప్రాయాలు లేవన్నారు. ఏడేండ్లుగా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని పలుమార్లు విమర్శించాం. ఏ పార్టీ అయినా రాజకీయ లబ్ది లేకుండా పని చేయదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల తాను వ్యక్తి గతంగా హర్షం వ్యక్తం చేస్తున్నాని, గత 7 సంవంత్సరాలుగా నోటిఫికేషన్లు ఇవ్వట్లేదని అనేక సార్లు మేము విమర్శించామన్నారు. యూత్ కాంగ్రెస్ ,ఎన్ఎస్‌యూఐ అనేక పోరాటాలు చేసాయన్నారు. ఈరోజు ఈ ఫలాలు వస్తున్నాయి అంటే.. సోనియా, రాహుల్ గాంధీ పాత్ర కీలకమన్నారు.

# ఆల్‌టైమ్ గరిష్టానికి మిర్చి ధరలు

**ఎనుమాముల మార్కెట్‌లో 41వేలు పలికిన ధర**
**ఆనందం వ్యక్తం చేస్తున్న మిర్చి రైతులు**

వరంగల్,మార్చి9: వరంగల్ జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు రోజురోజుకి పైపైకి ఎగబాకుతున్నాయి. బుధవారం మార్కెట్‌లో సింగిల్ పట్టి మిర్చికి రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాట్‌కు రూ. 41,000 ధర పలికింది. ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన మిర్చి రైతు లింగంపల్లి రవీందర్ సింగిల్ పట్టి మిర్చి ఎనుమాముల మార్కెట్ కు తీసుకురాగా ఖరీదు దారులు ఈ ధర నిర్ణయించారు. మార్కెట్ చరిత్రలో ఇదే ఆల్ టైం రికార్డుగా వ్యాపారులు, మార్కెటింగ్ అధికారులు చెపుతున్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి ధరలు పైపైకి ఎగబాకుతూ మార్కెట్‌ను చరిత్ర తిరగరాస్తోంది. వారం రోజుల క్రితం క్వింటా రూ.32వేలు పలకగా సోమవారం ఏకంగా రూ.35వేలు పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌లో ఇంత ధర పలకడం ఇదే ప్రథమమని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. తాజాగా బుధవారం 41 వేలు పలకడంతో మిర్చి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్ మండలం చెల్పూర్ రైతు బి.రాజేశ్వర్ 40బస్తాల దేశీ మిర్చి అమ్మకానికి తీసుకువచ్చాడు. దుర్గాభవానీ అడ్తి ద్వారా లక్ష్మీసాయి ట్రేడర్స్ నిర్వాహకులు క్వింటాకు రూ.35వేల చొప్పున కొనుగోలు చేశారు. ఈసందర్భంగా రైతు రాజేశ్వర్ మాట్లాడుతూ.. కష్టనష్టాలను భరించి మిర్చి సాగు చేసినందుకు మంచి ధర పలకడం సంతోషంగా ఉందన్నారు. పత్తి క్వింటాకు రూ.9,970ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో పత్తి ధర సైతం భారీగా పెరిగింది. క్వింటాకు రూ. 9,970 పలికింది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన రైతు హరీష్ ఏడు పత్తి



బస్తాలను అమ్మకానికి తీసుకువచ్చాడు. బాలాజీ అడ్తి ద్వారా సిరివల్లి ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు రూ. 9,970చొప్పున కొనుగోలు చేశారు.

### ఆలస్యంగా కళ్లు తెరిచిన

# జెలెన్‌స్కీ

**నాటోలో చేరబోవడంలేదని ప్రకటన**

కీవ్,మార్చి9: పూర్తిగా యుద్ధంలో మునిగి తీవ్రంగా నష్టపోయిన తరవాత ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ కళ్లు తెరిచారు. నాటో కూటమిలో చేరబోమని అన్నారు. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ నాటో సభ్యత్వాన్ని కోరబోమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. రష్యా అనుకూల ప్రాంతాల హోదాపై రాజీ పడేందుకు సిద్ధమేనని తెలిపారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఉక్రెయిన్‌ను అంగీకరించడానికి నాటో సిద్ధంగా లేదని తనకు అర్థమైన తర్వాత చాలా కాలం క్రితమే ఈ విషయంలో తాను వెనుకకు తగ్గానని చెప్పారు. ఔం÷క్ష కూటమి వివాదాస్పద అంశాలపైనా, రష్యాను ఎదుర్కొనడంపైనా భయపడుతోందని చెప్పారు. నాటోలో చేరడం గురించి మాట్లాడుతూ, మోకరిల్లి బిచ్చమెత్తుకునే దేశానికి అధ్యక్షునిగా తాను ఉండాలనుకోవడం లేదని చెప్పారు. ÷-రచ్చన్న



యుద్ధం ప్రారంభ కాలంలో సోవియెట్ యూనియన్ నుంచి తమను తాము కాపాడుకోవడం కోసం యూరోప్ దేశాలు నాటోను ఏర్పాటు చేసుకున్నాయి. తమ పొరుగు దేశం ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇవ్వాలనడాన్ని రష్యా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఫిబ్రవరి 24న యుద్ధం ప్రారంభించడానికి కారణంగా దీనినే చూపిస్తోంది. తన ముంగిట్లో పాశ్చాత్య దేశాల కూటమి సైనిక శక్తిని, ఔం÷క్ష విస్తరణను తనకు ముప్పుగా రష్యా పరిగణిస్తోంది. ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ప్రారంభించడానికి ముందు డోనెట్‌స్క్, లుగాన్‌స్క్ ప్రాంతాలకు స్వతంత్ర గణతంత్ర దేశాలుగా రష్యా గుర్తింపునిచ్చింది. 2014 నుంచి ఈ ప్రాంతాలు ఉక్రెయిన్‌తో పోరాడుతున్నాయి. ఈ ప్రాంతాలను సార్వభౌమాధికారంగల స్వతంత్ర దేశాలుగా ఉక్రెయిన్ గుర్తించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై చర్చించేందుకు తాను సిద్ధమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. తాను భద్రతాపరమైన హామీల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు.

# నిరుద్యోగులకు తీపి కబురు అందించిన కేసీఆర్

హైదరాబాద్,మార్చి9: నీళ్లు, నిధులు, నియామకాలే అంశాలుగా ప్రత్యేక తెలంగాణ కోసం గతంలో సీఎం కేసీఆర్ పోరాడారని రైతుబంధు చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న 80,089 పోస్టులనుభర్తీ చేస్తామని, కాంట్రాక్టు పద్ధతి పని చేస్తున్న 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని బుధవారం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి.. విద్యావంతులైన నిరుద్యోగులకు తీపి కబురు అందించినందుకు కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సీఎం ప్రకటించిన ఉద్యోగాలతో పాటు రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల్లోనున్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వం గత ఏడున్నరేళ్లలో 1.52లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందని, ఇందులో 1.33లక్షల ఉద్యోగాలకు ఎంపిక పూర్తయ్యిందన్నారు. మిగతా 19వేల ఉద్యోగాలకు ఎంపిక పక్రియ వివిధ స్థాయిలో ఉందని చెప్పారు. అలాగే ఉద్యోగాల ఎంపికలో అన్ని కేటగిరిల్లో పదేళ్లు గరిష్టంగా వయసు పెంచినందుకు రాజేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే సాగు, తాగునీరు అవసరాలను పూర్తి చేసి.. నిధులకు కొరత లేని రాష్ట్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగుల పాత్ర గణనీయమైందని, వాస్తవాన్ని గుర్తించి సీఎం కేసీఆర్ పూర్తి స్థాయిలో కసరత్తులు పూర్తి చేసి ఉద్యోగాల భర్తీ చేసే పక్రియను తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ప్రారంభించారన్నారు. స్థానికత ఆధారంగా అమలులోకి తీసు కొచ్చిన నూతన జోనల్ వ్యవస్థతో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు తప్పకుండా లభిస్తాయన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 80,089 ఉద్యోగాల ఎంపిక పక్రియ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ఇతర రాష్ట్ర ప్రభుత్వ రిక్రూట్మెంట్ ఏజెన్సీల ద్వారా పారదర్శకంగా నిర్వహించబడుతుందని, అందువల్ల తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ విద్యావంతులు, విద్యార్థులు నిరంతరంగా శ్రమించి పోటీ పరీక్షలకు హాజరుకావాలన్నారు. దేశంలో నిరుద్యోగ రేటు 7.2శాతం ఉంటే.. తెలంగాణలో 2.2శాతంగా ఉందన్నారు. ప్రతి ఐదు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక పోస్టు ఖాళీగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో, సంస్థల్లో దాదాపు 15లక్షల ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందని, పాలన సాఫీగా జరగడానికి వెంటనే కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



## కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు తరలింపు

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గతవారం రోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో 23 మందికి ఆపరేషన్స్ అవసరమని నిర్ణయించారు. వీరిని గత వారం ఆపరేషన్స్ చేసుకున్న 29 మందిని బస్‌లో హైదరాబాద్ ఎం.ఎస్. రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ కి తరలించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు జైన రమేష్, జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణా రెడ్డి, యెడమ సంజీవ రెడ్డి, కార్యదర్శి యెడమ మోహన్ రెడ్డి, తొదుపునూరి వెంకట నారాయణ, రేష్మా, నరేందర్ పాల్గొన్నారు.

## 80039 ఉద్యోగాల మెగా నోటిఫికేషన్లలో బీసీలకు అత్యంత ప్రాధాన్యత - మంత్రి గంగుల

**కరీంనగర్ మార్చి 09 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి ధన్యవాదాలు తెలిపిన బీసీ మంత్రులు. కష్టపడి చదివి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా



లని సూచించిన మంత్రి గంగుల కమలాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు చెప్పిన తీపి కబురు బీసీలకు వరప్రదాయినిగా మారబోతుందని, నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేసే 80039 ఉద్యోగాల్లో బీసీల వాటాగా అత్యధికంగా 23వేలకు పైగా బీసీ బిడ్డలు నేరుగా లబ్ధి పొందబోతున్నారని, బీసీల కోసం, బీసీ సంక్షేమం కోసం ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ ను అసెంబ్లీలోని తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ లు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీల కోసం ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీ అభ్యర్థులు ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారు.



**రాష్ట్ర ప్రభుత్వం నూతన జోనల్ విధానాన్ని రూపొందించి, దానికి అనుగుణంగా 80,039 ఉద్యోగాల నియామకాలు చేపట్టనున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని, అదేవిధంగా ఉపాధ్యాయుల పదోన్నతులు చేపడతామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని టి.ఆర్.టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుణహరి వెంకట ప్రసాద్**

## ఉత్తమ వెటర్నరీ మహిళా డాక్టర్ గా మాలతి రెడ్డి

**భీమదేవరపల్లి మార్చి 09 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో వెటర్నరీ డాక్టర్ గా సేవలందిస్తున్న మాలతీ రెడ్డికి కృషి విజ్ఞాన కేంద్రం వరంగల్ వారు ఉత్తమ మహిళా




పశు వైద్యురాలిగా సన్మానించారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం డా. మాలతిని సన్మానించారు.




బడ్జెట్ సమావేశాలు మొత్తం బిజెపి ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్లోని కలెక్టరేట్ ఎదుట రాజ్యాంగ పరిరక్షణ దీక్ష



అసెంబ్లీలో ఉద్యోగ నియామకాల ప్రకటనతో ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్, కొప్పుల ఈశ్వర్ లకు పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చిన స్వీట్లు పంపిణీ. ముఖ్యమంత్రి కెసిఆర్ కు ధన్యాదాలు



కరీంనగర్ పట్టణం 38వ డివిజన్‌లో మంచి నీటి పైప్ లైన్‌కు భూమి పూజ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి

# అవగాహనతో యూనిట్ల ఎంపిక చేపట్టాలి

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** దళిత బందు పథకం యూనిట్ ల ఎంపిక అవగాహనతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో దళిత బంధు పథకం, మన ఊరు మన బడి ప్రణాళిక కార్యక్రమం, ఉపకారవేతనాలపై సంబంధిత



అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళిత బంధు పథకం కింద ఎంపిక చేస్తున్న ప్రతి యూనిట్ పై మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న పథకం ఏర్పాటుకు కావలసిన ఉత్పత్తి, మార్కెటింగ్, రవాణా తదితరమైన వనరులపై సమగ్రంగా సమీక్షించాలన్నారు. పథకం ఎంపికలో 4 సెక్టార్లను ప్రాధాన్యత గా తీసుకోవాలన్నారు. మొదటి సెక్టార్ క్రింద వ్యవసాయ కార్యకలాపాలయిన డెయిరీ, పౌల్ట్రీ ల నిర్వహణ, ట్రాక్టర్ ల కొనుగోలు, రెండవ సెక్టార్ రవాణా, మూడవది రిటైల్ అమ్మకాలు, చివరిదిగా 4వ సెక్టార్ క్రింద పరిశ్రమలు వంటి యూనిట్స్ పై దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలియజేసారు. ఉదాహరణకు మొదటి సెక్టార్ అయిన వ్యవసాయ అనుబంధమైన డయరీ ఫామ్ నిర్వహణ చేపట్టాలంటే పశువుల ఆరోగ్యంగా ఉంచేందుకు షెడ్డు ఉండాలని, పశుగ్రాసం తో పాటు నీరు కూడా అందుబాటులో ఉండాలని, తద్వారా పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. లబ్దిదారుడు గేదెలను కొనుగోలు చేయనున్నందున అందుకు కావలసిన నిర్వహణ సామర్థ్యం ఉన్నదా, లేదా, అన్నది అధికారులు పరిశీలించాలని షెడ్ ఏర్పాటు, పశుగ్రాసం నిల్వకు స్థలం వంటివి పరిశీలించాలని, సాధ్యమైనంతవరకు భూమి ఉంటే పశుగ్రాసం పెంచేందుకు మరింత అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా ప్రతి పథకం కు కావలసిన పూర్తి వనరులు అందుబాటులో ఉన్నాయో లేవో పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామపెద్దలు, అనుభవజ్ఞులు, లను కమిటీ వేసి పథకాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపికైన వారికి వర్కుషాప్ నిర్వహిస్తామన్నారు. మన ఊరు...మన బడి ప్రణాళిక కార్యక్రమానికి రెండు బ్యాంక్ ఖాతాలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రముఖులు, ఎన్. ఆర్.ఐ.లు, పూర్వ విద్యార్థుల వివరాలను తీసుకొని ప్రభుత్వ ఉద్దేశాన్ని, సమాజ అభివృద్ధిని వివరించాలన్నారు. యువజన, మహిళ సంఘాల సహకారం తీసుకోవాలని, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో పాటశాలలను సందర్శించి అభివృద్ధి పనులపై చర్చించి, ప్రాధాన్యత గల పనులు చేపట్టేందుకు సమాయత్తం కావాలన్నారు. గ్రామాలలోని రోడ్లు, డ్రైనేజి ల పరిశుభ్రతకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడమే గాక పాఠశాలలు, హాస్పిటల్ ల మరుగుదొడ్లు పరిశుభ్ర పరచాలన్నారు. అలాగే గ్రామాలలో పంచాయతీ అధికారులు, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు ప్రభుత్వ భవనాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు గుర్తించి ప్రాధాన్యత కనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఉపకారవేతనాల దరఖాస్తులను ఆన్లైన్ చేయడంలో 80 శాతం పూర్తైనందున మిగతా 20 శాతాన్ని వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ లు భాస్కర్ రావు, అబ్దుల్ హమీద్, ఆర్డీఓ లు కృష్ణవేణి, మధు మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ఖాళీలను 2399 మాత్రమే చూపడం మోసపూరితం

**కరీంనగర్ మార్చి 09 (ప్రజామంటలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి కె సీ ఆర్ అసెంబ్లీలో 91 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. ఇందులో గిరిజన ఖాళీలను 2,399 మాత్రమే చూపడం గిరిజన నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేయడమేనని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 32 శాఖల్లో 22 వేలకు పైగా గిరిజన బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆనాడు ప్రభుత్వ శాఖలు నివేదికలు సమర్పించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 వేల గిరిజన బ్యాక్లాగ్ పోస్టులు వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్నట్టు



తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీ ఆందోళన సందర్భంగా చెప్పింది. వాటిని భర్తీ చేయడంలో ఆంధ్ర పాలకులు మోసం చేశారని మేము అధికారంలోకి రాగానే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ తోపాటు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడే కేవలం 2399 ఖాళీలను మాత్రమే భర్తీ చేస్తున్నట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించడం గిరిజన నిరుద్యోగులకు తీవ్ర ఆందోళన, నిరాశకు గురిచేసింది. తెలంగాణ ఏర్పడిన గత ఎనిమిది సంవత్సరాల కాలంలో షెడ్యూల్ ప్రాంతంలోని ఐటీడీఏ లు,ఇతర ప్రభుత్వ శాఖలతో పాటు కొత్త జిల్లాల ఏర్పాటు, జోనల్ వ్యవస్థలో గిరిజన బ్యాక్లాగ్ పోస్టులతోపాటు అనేక కొత్త ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో వందలాది గిరిజన గూడేలు, తండాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం 6 శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్ పెంచక పోవడంతో గత ఎనిమిదేళ్ల కాలంలో గిరిజనులకు రావాల్సిన విద్యా, ఉద్యోగాలతో పాటు రాజకీయరంగంలో తీవ్రంగా నష్టపోయారు. ఇటువంటి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉద్యోగాల భర్తీ ప్రకటన గిరిజనులకు మరింత అన్యాయం చేసేదిగా ఉన్నది.రాష్ట్రంలో గత ఉమ్మడి రాష్ట్రం నుండి ఖాళీగా ఉన్న 13వేల గిరిజన బ్యాక్లాగ్ పోస్టుల తో పాటు జిల్లాల విభజన, శాఖల విభజన, జోనల్ వ్యవస్థ లో ఏర్పడిన గిరిజన ఖాళీ లన్నిటినీ భర్తీ చేసే విధంగా ప్రత్యేక గిరిజన నోటిఫికేషన్ ఇవ్వాలని లేకపోతే అన్ని గిరిజన, విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాపిత ఉద్యమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు.

### ముఖ్యమంత్రి చేసిన ప్రకటనల వల్ల
# నిరుద్యోగులు సంతృప్తిగా లేరు

**కరీంనగర్ మార్చి 09 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో తెరాస అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని 2014 ఎన్నికల సందర్భంగా పలు రాజకీయ వేదికల ద్వారా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, రెండవ సారి అధికారం లోకి వచ్చినప్పటికీ ఏనాడు ఈ విషయంపై స్పష్టత ఇవ్వలేదు అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు 3016 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి తెలంగాణ



యువత ఓట్లను కొల్లగొట్టి అధికారం తన వశం చేసుకుని, ఈ హామీని నెరవేర్చకపోవడం పట్ల తన ప్రభుత్వంపై తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని గమనించిన కేసీఆర్ కేవలం యువతను మభ్య పెట్టేందుకే ఉద్యోగ నోటిఫికేషన్ల ప్రకటన చేసినాడు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీల విషయమై పూర్తి వివరాల కోసం నియమించిన బిశ్వాల్ కమిటీ నివేదిక ప్రకారం ఒక లక్షా 91 వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని తెలిపింది. కానీ ఆ ఉద్యోగ ఖాళీల సంఖ్య 91 వేలకు కుదించడం, అందులో ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలు చేస్తున్న వారిని కలపడం ద్వారా ఆ స్థానంలో తమకు ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువతను కెసిఆర్ నిరాశపరిచారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తన ప్రభుత్వంపై ప్రజలనుండి వ్యతిరేకత వస్తుందనే విషయాన్ని పసిగట్టిన కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రజల నుండి తనను,తన ప్రభుత్వాన్ని రక్షించుకోవడం కోసం మాత్రమే ఈ ఉద్యోగం నోటిఫికేషన్ల ప్రకటన చేశారు అనే విషయాన్ని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గుర్తిస్తారు అనే విషయాన్ని కెసిఆర్ గమనించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలియ జేస్తున్నాము అన్నారు.

## జనగామ చౌరస్తాలో సిగ్నల్ పాయింట్లు ఏర్పాటు చేయాలి


**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** జనగామ చౌరస్తాలో సిగ్నల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ




కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. బుధవారం జనగామ సిపిఎం పార్టీ ఆఫీస్‌లో పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బూడిద గోపి అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లా అయిన అభివృద్ధి జరగలేదని, టిఆర్ఎస్ ఏడు సంవత్సరాలు పాలనలో జనగామ పట్టణంలో కోతులు పందులు దోమలు నివారించడంలో విఫలమైందని అన్నారు. కలెక్టర్ ఆఫీస్ ఓపెనింగ్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రాకతో హడావిడిగా అటు ఇటు పనులు చేసినట్టు ప్రజలను అధికారులు రాజకీయ నాయకులు నమ్మించారు కానీ పట్టణ సుందరీకరణ పని హైదరాబాద్ సెంటర్ డివైడ్ సిద్దిపేట సెంటర్ డివైడ్ మరియు సెంటర్ లైటింగ్ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నదని అన్నారు. సిగ్నల్ పాయింట్ జనగామ చౌరస్తాలో లేకపోవడం దురదృష్టకరం అనేక సందర్భాలలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే చౌరస్తాలో సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటో వార్డు లోని ఆర్డిఓ ఆఫీస్ ముందు ఉన్న పార్క్ ను ఆధునిక గురించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. చీటకోడూరు ఫిల్టర్బెడ్ ద్వారా జనగామ పట్టణానికి మంచి నీటిని అందించాలని కోట్ల రూపాయలు పెట్టి ఫిల్టర్బెడ్ ఏర్పాటు చేస్తే దానిని శుద్ధి కరెక్ట్ గా చేయక పురుగులు నాసు వస్తున్నాయని, మంచి నీటిని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శ్రీనివాస్, ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, ఎండి అజారుద్దీన్, బిట్ల గణేష్, కళ్యాణం లింగం, బాలే వెంకట మల్లయ్య, బొట్ల శ్రావణ్. పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత పాల్గొన్నారు.

# నెలుట్ల నర్సిహ్మారావు అందరి వారు

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చౌడారం గ్రామంలో రాత్రి గ్రామానికి చెందిన నెల్లుట్ల నర్సిహ్మారావు 2వ వర్ధంతి ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు ముక్క స్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తాటి కుమార్, అతిథిగా గ్రామ సర్పంచ్ ముక్క రాజయ్య, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, మాజీ సర్పంచ్ చెరుకూరి యాదయ్య, బీజేపీ నాయకులు కొంతం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నీలం స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటి కుమార్



మాట్లాడుతూ నర్సిహ్మారావు అందరివారని, ఎంత ఎదిగిన ఒదిగి ఉండే స్వభావం భౌతికంగా మనల్ని విడిచిన అందరి హృదయాల్లో బతికే ఉన్నారని,నేటి తరం రాజకీయ నాయకులకు, ఆదర్శవంతమైన నాయకుడని అన్నారు. పేద ప్రజలకు తన స్వంత భూమిని దానం చేసి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని రాంరెడ్డి,మారగొని రమేష్, మునిగే పరశురాములు, యసారపు ప్రవీణ్, మారపక అనిల్, సాంబరాజు జంపయ్య, యసారపు కృష్ణంరాజు, దూడల పరశురాములు, చెరుకూరి సత్తయ్య, కర్ల సిరన్ రెడ్డి, రాచకొండ బాలరాజు పాల్గొన్నారు.




మలబార్ గోల్డ్ ట్రస్ట్ వారు గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న అనాథ నిరుపేద విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలను 11 మంది విద్యార్థులకు కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిపి జవ్వాజి రేవతి గణేష్ అందజేసారు. పాల్గొన్న ట్రస్ట్ ప్రతినిధులు విక్కీ శ్రీనివాస్, ఎంపిడిఓ నవీన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు

## ప్రపంచ రికార్డ్ సృష్టించిన జనగామ అమ్మాయిలు రుద్ర, అనూష

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జనగామ అమ్మాయిలు రుద్ర, అనూష ప్రపంచ రికార్డ్ సృష్టించారు. అబ్బాస్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో మంగళంపల్లి రాజు అధ్యక్షతన స్థానిక ఎన్ ఎం.ఆర్ గార్డెన్స్ లో



మహిళ దినోత్సవం నిర్వహించగా ముఖ్య అతిధులుగా ఎంపీపీ ల ఫోరమ్ జనగామ జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ, తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్ల ఉపేందర్ రెడ్డి, పాల్గొనీ మహిళలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని, మహిళలు అన్ని విషయాల్లో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్ర 2022 గుంజీలను 56 నిమిషాలలో పూర్తి చేసి ప్రపంచ రికార్డ్ సృష్టించింది. అనూష 2022 ఎడమ చేతి పంచులను 13 నిమిషాలలో పూర్తి చేసి ప్రపంచ రికార్డ్ సృష్టించింది. ఈ ఇరిగురిని చిట్ల జయశ్రీ అభినందించింది. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ పోకల జమున, ఎ.ఎం.సి చైర్మన్ విజయ పగిటిపాటి సుధా సుగుణాకర్ రాజు,పేర్ని స్వరూప, వంకుడొతు అనిత, దీప్తి రమేష్, జనగామ ఆర్.పి మంగళంపల్లి రాజు, టి.జి.వి.పి గన్ను కార్తిక్, ఎన్ఎస్యు.ఐ అభిగౌడ్, తుంగ కౌశిక్, కెయు జాక్ అసర్ల, సుభాష్, తరిక్, వి.ఎస్ ఎఫ్ రాహుల్, అశోక్, తైక్వాండో మాస్టర్ అబ్బాస్, బింగి నర్సింహులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ప్రకటనతో కరీంనగర్ పట్టణంలో తెరాస సంబరాలు

**కరీంనగర్ మార్చి 09 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం తెలంగాణ చౌక్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో లక్ష ఉద్యోగాల నియామకాలకు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంబరాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేయర్ సునీల్ రావు కరీంనగర్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, వేలాది నిరుద్యోగులు, యువత మరియు విద్యార్థులు పాల్గొని పటాకులు పేల్చుతూ, నృత్యాలు చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

### భాజాపా మండల శాఖ ఆధ్వర్యంలో
## ఎమ్మార్వోకు వినతిపత్రం


**మల్యాల మార్చి 09 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ విరుద్ధంగా ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేలను శాసనసభలో జరిగే బడ్జెట్ సమావేశాలకు



హాజరు అవకుండా సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మార్వో సుజాత కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండలం కన్వీనర్ బొబ్బిలి వెంకటస్వామి,ఎంపీటీసీ రాచర్ల రమేశ్, నాయకులు బొట్ల ప్రసాద్, గాజుల మల్లేశం, ముదుగంటి రాజరెడ్డి, జనగాం రాములు, గంగారాం, శ్రీనివాస్, నేరెళ్ల శ్రవణ్ రెడ్డి, తడగొండ రాజు, లక్ష్మారెడ్డి, మల్లేశం, రవి, చక్రం గౌడ్, కిషన్, సోనాక్షి, శ్రీనివాస్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**భీమదేవరపల్లి మార్చి 09 (ప్రజామంటలు):** మండలంలోని రత్నగిరి గ్రామంలో కడుపు నొప్పి భరించలేక ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వంగర ఎస్సై బి. నవిత తెలిపిన వివరాల ప్రకారం, ఇరువాల మల్లయ్య (70) గత 20 సంవత్సరాలుగా మద్యానికి బానిసై, అనారోగ్యానికి గురై కడుపు నొప్పి భరించలేక బుధవారం మధ్యాహ్నం 12 గం.ల సమయంలో ఇంట్లో ఎవరూ లేనపుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని బంధువు ఇరువాల సదాశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ధర్మపురి దేవస్థానానికి రూ. 38.86 లక్షల ఆదాయం

**ధర్మపురి మార్చి 09 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రస్థ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి డిసెంబర్ 14 నుండి మార్చి 9 వరకు 85 రోజులకు సంబంధించి వివిధ ఆలయాల సంబంధిత హుండీలను బుధ వారం విప్పి లెక్కింపగా, వాటి ద్వారా 38,86,210 రూపాయల ఆదాయం సమకూరింది. అలాగే 39 గ్రాముల మిశ్రమ బంగారంబీ 5 కిలోల 10 గ్రాముల మిశ్రమ వెండి, 44 విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ వివరించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రవి కిషన్, ధర్మపురి దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అలువాల, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, దేవస్థానం మాజీ చైర్మన్ రాజేందర్ అక్కనపల్లి, మాజీ ధర్మ కర్త గునిశెట్టి రవీందర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దిగంబర్ నేతృత్వంలోని తిరుమల సేవా గ్రూప్ సభ్యులు, కరీంనగర్, ధర్మపురి, లక్సెట్టిపేట వ్యాపారులు, పోలీసులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



అసెంబ్లీలో ఉద్యోగ నియామకాల ప్రకటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ప్రారంభోత్సవం మరియు మెడికల్ కాలేజీ మరియు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భూమిపూజకు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే సంజయ్.

## జాతీయ అథ్లెటిక్ పోటీల్లో రాణించిన విజేతలకు సన్మానం

**సికింద్రాబాద్, మార్చి 09 ( ప్రజామంటలు):** అథ్లెటిక్ పోటీల్లో విజేతలకు మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు హైదరాబాద్ జిల్లా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్.పీ. భగవాన్ తెలిపారు. 35 నుంచి 80 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ అథ్లెట్స్ వారణాసిలో నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రన్నింగ్, వాకింగ్ , జంప్స్, త్రోస్ తదితర పోటీల్లో పాల్గొని క్యాష్ అవార్డుతో



పాటు గోల్డ్ మెడల్స్ పొందారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడల్స్ గెల్చుకున్న విజేతలతో పాటు అసోసియేషన్ జాయింట్ సెక్రటరీలు లక్ష్మన్ రావు, పి.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ మెడికల్ ఆఫీసర్ను సన్మానించిన మంత్రి తలసాని

**సికింద్రాబాద్, మార్చి 09 ( ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సనత్ నగర్ ఆయుష్ మెడికల్ఆఫీసర్ డా.గాయత్రి దేవిని



సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి మహిళా ఉద్యోగులకు వుమెన్స్ డే గ్రీటింగ్స్ చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ టీ ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి , రేడియోలజీ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల నవాబుపేట పురుషుల పొదుపు సంఘం 10వ వార్షిక వార్షిక మహాసభలో నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏడవసారి ఏకగ్రీవంగా కంది వేణు ను ఉపాధ్యక్షుడిగా కూతురు సంపత్ రెడ్డి, డైరెక్టర్లుగా బత్తుల రాజేశం, దుర్గం వెంకటయ్య, పోతరవేణి ఆగయ్య, పిల్లి రవీందర్, ఇనుగాల సంపత్ రెడ్డి, కాంతాల చిన్న వెంకటరెడ్డి, ఠాగూర్ జితేందర్ సింగ్, బోయిని సతీష్, మట్టెల కొమురయ్య, వంగ మల్లేశం లను ఎన్నుకున్నారు.





## బడ్జెట్లో మైనారిటీల సంక్షేమానికి మొండిచెయ్యి

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీల సంక్షేమానికి మొండిచెయ్యి చూపించిందని ఆవాజ్ జనగామ జిల్లా కార్యదర్శి ఎం.డి. అజారోద్దిన్ అన్నారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆవాజ్ జిల్లానాయకులు ఎం.డి మహబూబలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎం.డి. అజారోద్దిన్ పాల్గొని మాట్లాడారు. 2లక్షల 56 వేల కోట్ల బడ్జెట్ లో మైనారిటీ సంక్షేమానికి కేవలం 1728 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సుధీర్ కమీషన్ నివేదిక సిఫార్సులను తానే అమలు చేయడం లేదు.



అంచనాలను సవరించి 5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మైనారిటీ విద్యార్థుల స్కాలర్ షిప్ లకు 7 కోట్ల కోత విధించారు. పేద విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్స్ కు కేటాయింపులు పెంచలేదు. లక్షల మంది యువతీ, యువకులు, చిరు వ్యాపారులు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్స్ కోసం ఎదురు చూస్తున్నారని, కానీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు పెంచలేదని విమర్శించారు. మల్టీ సెక్టోరల్ అభివృద్ధి ఫండ్ కు కోత విధించారు. గత ఐదేళ్లుగా అభివృద్ధి కోసం కేటాయింపులు పెంచలేదు. కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీలకు తీయటి మాటలు చెబుతూ బడ్జెట్ కేటాయింపుల్లో తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి మైనారిటీ సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి, మైనారిటీ బంధు పథకం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. బురహాన్, ఎం.డి. మునీర్ పాష, ఎం.డి. అన్వర్, యాకుబ్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో బిజెపి రాజ్యాంగ రక్షణ దీక్ష

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో చౌరస్తాలో రాజ్యాంగ రక్షణ దీక్ష బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి పాల్గొని





మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సిఎం ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ముగ్గురు బిజెపి శాసన సభ్యుల సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భాజపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, అప్రజాస్వామిక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి. ఎల్ ఎ రెడ్డి, ఉడుగుల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్ర గుప్త, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్ శర్మ, కొంతం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సొమిడి వెంకటరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారాయణ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, మోర్చా పట్టణ అధ్యక్షులు తోకల హరీష్, కిసాన్ మోర్చా నాయకులు రంగారెడ్డి పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కావాలి

**లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ రాధికా జైస్వాల్**

**అప్స, టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో వుమెన్స్ డే**

**సికింద్రాబాద్ మార్చి 09 (ప్రజామంటలు):** నేటి సమాజాంలో మహిళలు పురుషులతో ఏమాత్రం తీసిపోకుండా సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని , లింగ వివక్షత లేని సమానత్వ సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెట్రోపాలిటిన్ లీగల్ అథారిటీ సర్వీస్ సెక్రటరీ రాధికా జైస్వాల్ కోరారు. అప్స, టీబీ అలర్ట్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సికింద్రాబాద్ లోని విక్టోరియా రాణిగంజ్ లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మెట్రోపాలిటిన్ లీగల్ అథారిటీ సర్వీస్ నాంపెల్లి కోర్టు సెక్రటరీ రాధికా జైస్వాల్ మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మాణం కోసం ప్రయత్నిస్తున్న నేటి మహిళలు ఐక్యమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అప్స లాంటి స్వచ్ఛంద సంస్థలు మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సికింద్రాబాద్ సీడీపీవో సునంద మాట్లాడుతూ...నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా కొన్ని ప్రాంతాల్లో స్త్రీలపై భౌతిక, లైంగిక దాడులు జరగడం విచారకరమన్నారు. ఆకాశంలో సగమైన మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించడం నేర్చుకోవాలని, స్త్రీలను గౌరవించే దేశంలో అభివృద్ధికి చోటు ఉంటుందని, తమ సంస్థలో ఉద్యోగాలు, శిక్షణ కార్యక్రమాల్లో మహిళలకు 60 శాతం రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అప్స ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ హజారే అన్నారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు, స్నాక్స్





పంపిణీ చేశారు. ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు మహిళలకు ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అప్స కో ఆర్డినేటర్ బస్వరాజ్, మొబిలైజర్ శోభ, బొట్టు రమేశ్, టీబీ అలర్ట్ ఇండియా కమ్యూనిటీ కో ఆర్డినేటర్ తులసి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ముక్కెర

**నర్మెట/చిల్పూరు మార్చి 09 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని మచ్చుపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన క్రి.శే మామిడాల బుచ్చయ్య గారు కొద్ది రోజుల ముందు రోడ్డు ప్రమాదంలో మరణించారు , ఈ రోజు వారి కుటుంబానికి దశదిన కర్మ సందర్భంగా బీజేపీ రాష్ట నాయకులు సామాజికవేత్త ముక్కెర తిరుపతి రెడ్డి గారి సహకారంతో బిజెపి నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ గారి ఆదేశానుసారం 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నాయకులు మాట్లాడుతూ.... ఈ కార్యక్రమంలో రంజిత్,



రాజు తదితరులు పాల్గొన్నారు. చిల్పూరు మండలం కొండాపూర్ గ్రామం లో కర్ణకంటి కనకవ్వ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని బిజెపి మండల అధ్యక్షులు పెండ్యాల దిలీప్ కుమార్ 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి, జిల్లా ఎస్ టి మోర్చా మాజీ అధ్యక్షుడు గుగులోథ మధు, ప్రధాన కార్యదర్శి గాలి రాజు, సాదం భీమన్న, మారబోయిన రమేష్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సినిమాతో గుర్తింపు పొందడం అదృష్టం

**సినీ దర్శకుడు సతీష్ పరమవేద**

**జగిత్యాల మార్చి 09 (ప్రజామంటలు):** జగిత్యాలకు చెందిన సతీష్ పరమవేద సినిమా మీద ఉన్న మక్కువతో గత 12 సంవత్సరాలుగా సినీ ఇండస్ట్రీలో కో డైరెక్టర్గా పలు చిత్రాలకు, క్రేజీ దర్శకుల వద్ద పనిచేసిన అనుభవంతో ఇటీవల తన దర్శకత్వంలో వెలువడిన ఊరికి ఉత్తరాన చిత్రాన్ని తెలంగాణ ప్రేక్షకులు ఆదరించడం తర్వాత చిత్రముగా దిల్ రాజు రెండవ చిత్రముగా సీతా కళ్యాణ వైభోగమే చిత్రానికి దర్శకత్వం భాధ్యతలు అప్పచెప్పడం గర్వంగా ఉందని ఇండస్ట్రీలో జగిత్యాల జిల్లాకు పేరు తేవడం నా బాధ్యత అని భవిష్యత్తులో మరిన్ని చిత్రాలకు పనిచేసే అవకాశములు వస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం రోజున జగిత్యాలకు విచ్చేసిన దర్శకుడు సతీష్ పరమవేదను కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజు



శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూసారపు శ్రీనివాస్ గౌడ్, కోటగిరి వంశీదర్, రాపర్తి రవి, వొల్లాల ప్రదీప్ తదితరులు హాజరయ్యారు.

**చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి**

## విక్రయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జనగామ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లా బచ్చన్నపెట్ లోని రిజిస్ట్రేషన్ నంబర్ 2321 గల భూమి 120 చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వర్యంలో రిజిస్టర్ చేయవలసిన భూమి అక్రమంగా వేముల బాలరాజు తన సొంత పేరు మీద చేసుకున్న ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై మిగతా సభ్యులు నిలదీయడంతో నా ఇష్టం అని వ్యాఖ్యానించారు. దీంతో సభ్యులందరు తమ కుల వృత్తికి సంబంధించిన భూమిపై బాలరాజు ఆక్రమించడం సరైనది కాదని, బుధవారం జనగామ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.



## 13న తెలంగాణ ట్రెడిషనల్ ఆర్ట్స్, ఫిల్మ్ అసోసియేషన్ యాదాద్రి సమావేశం

**హైదారాబాద్ మార్చ్ 09 (ప్రజా మంటలు):** తెలంగాణ ట్రెడిషనల్ ఆర్ట్స్, ఫిల్మ్, టివి, డిజిటల్ డవలప్ మెంట్ అసోసియే షన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం మార్చ్ 13, ఆదివారం, మధ్యాహ్నం 2, గంట లకు కాచరాజు జయ ప్రకాష్ రావు, నియర్ వసుంధర టాకీస్, ఖాజా మహల్లా, భువనగిరి లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ దేశ్ పాండే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జాన పద, సాంప్రదాయ, వారస త్వ, ఆధ్యాత్మిక కళాకారుల ను, ప్రాచీన కళారూపాలను పునరుజ్జీవింప చేసు కొని వాటి పరిరక్షణ కోసం ఉద్య మించాలిసిన అవసరం ఆసన్నమైందని, దాంతో పాటు వేలకోట్ల రూపాయల వ్యాపార కేంద్రమైన తెలంగాణ సినీ, టివి పరిశ్రమలో నేటికి రాష్ట్ర విభజన చట్టాలు అమలు కాకపోవడం వల్ల స్థానిక తెలంగాణ సినీ కార్మికులకు కళాకారులకు టెక్నీషియన్స్ కు ఉపాధి అవకాశాలు దక్కడం లేనందున మన ప్రాథమిక హక్కుల కోసం ఉద్యమ బాట పట్టాలిసిన అవసరం ఏర్పడిందని, అందుకోసం జిల్లాలో ఉన్న కళా కారులందరికి సమాచారం అందించి సమావేశం విజయవంతం చేయాలని, వివరాలకు 9032005753 సంప్రదిం చాలని మురళీధర్ దేశ్ పాండే కోరారు.

## ఉద్యోగనియామకాల ప్రకటన పట్ల దేవీప్రసాద్ హర్షం

**హైదారాబాద్ మార్చ్ 09 (ప్రజా మంటలు):** ఈరోజు అసెంబ్లీలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దాదాపు 90 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని శాఖల వారీగా వివరాలు ఇవ్వడం మరియు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం పట్ల తెలంగాణ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షులు దేవి ప్రసాద్ హర్షం ప్రకటించారు. దేశంలో తొలిసారిగా స్థానిక రిజర్వేషన్ల పేరిట 95 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం అద్భుతమైన నిర్ణయమని, మరియు ఉద్యోగాల క్యాలెండర్ ప్రతియేటా ప్రకటిస్తామని చెప్పి నూతన పరిపాలనా సంస్కరణలు శ్రీకారం చుట్టడం వలన రాష్ట్రంలో ప్రజలకు మరింత మేలైన సేవలు అందుతాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలను తొలగిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రజావ్యతిరేక ప్రభుత్వంగా నిలబడుతున్న సందర్భంలో, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తెలంగాణ ప్రజల ఆకాంక్షల అమలు కోసం ఏడు వేల కోట్లు ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా నిర్ణయం ప్రకటించడం సాహసోపేతమైన చర్యఅని దేవి ప్రసాద్ అన్నారు.

## ఎక్సైజ్ సిఐకి ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం మార్చి 09 (ప్రజామంటలు):** మెట్టుపల్లి ఎక్సైజ్ సీఐ రాధ ను మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి వచ్చిన ఎక్సైజ్ సిఐ కి, బుధవారం గౌడ సంఘ భవనంలో సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నూతనంగా నిర్మించి ప్రతిష్టించిన



పుట్ట ఎల్లమ్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, ఎక్సైజ్ ఎస్సై జావిద్, డబ్బా గౌడ సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యనారాయణ గౌడ్, అబ్బూరి ఎల్లా గౌడ్, గౌడ సంఘ సభ్యులు అబ్బూరి చిన్న మల్లయ్య, కుంట గంగారం, గరిగే ప్రకాష్, గరిగే అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించండి

**జనగామ మార్చి 09 (ప్రజామంటలు):** విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లా కేంద్రంలోని



కలెక్టరేట్ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యసంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ లకు రెండు వేల కోట్లు మంజూరు చేయాలని, పెన్షన్లు డబుల్ బెడ్ రూమ్స్, నిరుద్యోగ భృతి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ వినతిపత్రం లో పేర్కొన్నారు. జనగామ మండల అధ్యక్షుడు మద్దోజు మహేంద్ర చారి ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాలూరి మల్లికార్జున చారి, ఉపాధ్యక్షుడు నారోజు రాము, మండల యూత్ అధ్యక్షుడు జె .శ్రవణ్ కుమార్ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు అకోజు ఆంజనేయులు, పి. రతన్ కుమార్, ఎం. ఆనంద్ ఆంజనేయులు, వెంకటరత్నం, గోపి, వెంకటరమణ, రామబ్రహ్మం పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్ర పాటానికి పాలబిశేకం

చిల్పూర్ మార్చి 09 (ప్రజామంటలు): మండల కేంద్రము లోని చిన్న పెండ్యాల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ & తెరాస జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి తో కలిసి కేసీఆర్ చిత్రపటానికి



పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి సంబరాల్లో చేసుకున్నరు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... శాసనసభలో ముఖ్యమంత్రి, కెసిఆర్ గారు 80,039 ఉద్యోగుల రిక్రూట్మెంట్ కు తక్షణం నోటిఫికేషన్ జారీ చేసి 11,103 కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ జేషన్ చేసినందున ఈ సంబరాలను జరుపుకుంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసిల ఫోరం అధ్యక్షులు రవీందర్, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, నియోజకవర్గ నాయకులు బాలరాజు, వెంకట్ స్వామి, దామోదర్, గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు, మార్కెట్ డైరెక్టర్ రాజన్ బాబు, మండల నాయకులు రంగు రవి, ఎడ్ల మహిపాల్, మరియు సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com